


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 01, అక్టోబర్ 2025 16 పేజీలు

# గందరగోళం

**కేంద్ర ప్రభుత్వ ఆశయాలకు తూట్లు**

**తగ్గిన జీఎస్టీ రేట్ల పట్టిక ఎక్కడ ..?**

**జీఎస్టీ పేరుతో నిలువుదోపిడి**

**జీఎస్టీ 2.0 సంస్కరణలపై కొరవడిన అవగాహన**

**ప్రజలకు జవాబుదారి ఎవరు ..?**

**వ్యాపారుల దోపిడిని అరికట్టే యంత్రాంగం ఎక్కడా ?**

**జీఎస్టీలో పారదర్శకత ఏది ?**

**లాలూచీనా ... విధుల పట్ల నిర్లక్ష్యమా ?**

**భద్రాద్రిలో ప్రజలను నిలువునా దోచేస్తున్న వ్యాపారస్తులు**

**భద్రాచలం, ప్రభాతవార్త :** గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ (జీఎస్టీ) అమలుపై ప్రజలకు సరైన అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమయ్యారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం జీఎస్టీలో తీసుకువచ్చిన వినూత్న మార్పుల్లో భాగంగా జీఎస్టీ 2.0 సంస్కరణలను ఆసరాగా చేసుకుని వ్యాపారస్తులు తమ ఇష్టానుసారంగా ధరలు పెంచి గందరగోళ బిల్లింగ్ పద్ధతులతో వినియోగదారులను దోచుకుంటున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంలో వివిధ వస్తువులపై వ్యాట్, సెంట్రల్ ఎక్సైజ్, సర్వీస్ ట్యాక్స్ మొదలగు అనేక విధాలలో పన్నులు వసూలు చేసే వారు. వీటన్నింటిని ఒకే విధమైన ట్యాక్స్‌లోనికి జూలై 01,2017న తీసుకువస్తూ జీఎస్టీగా నామకరణం చేసి జీరో పర్సంట్, 5,12,18,28 పర్సంట్‌లు మొదలగు విధాలుగా ట్యాక్సులను విధిస్తూ అమలు చేస్తుంది. వీటిపై సామాన్య ప్రజలకు మోయలేని భారం ఏర్పడుతుందని ప్రజాశ్రేయస్సే అంతిమలక్ష్యంగా పనిచేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ కౌన్సిల్‌తో సమావేశం అయ్యి జీఎస్టీ 2.0ను ప్రకటించింది.

ఆగష్టు 3, 2025న జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయం తీసుకుని ప్రజలకు అనునిత్యం అవసరమైన నిత్యావసర వస్తువులను 0 - 5 పర్సంట్‌లోకి తీసుకువస్తూ అదేవిధంగా అనేక వస్తువులపై జీఎస్టీ స్లాబ్‌ను తగ్గిస్తూ 5 శాతంలో అధిక శాతం వస్తువులను 0 శాతంలోనికి, 12 శాతం ఉండే వస్తువులను 5 శాతం లోనికి, 18,28 శాతంలో ఉండే అనేక గృహోపకరణాలను, ప్రజా అవసరాలకు అనుగుణమైన వాటిని 12 శాతం లోనికి తీసుకువచ్చి ప్రజలకు మేలు చేసింది.

ఇటువంటి సంస్కరణలు తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వ ఆశయాలను తూట్లు పొడుస్తూ నేటికి పాత పద్దతులనే అనుసరిస్తూ దసరా పండగను ఆసరాగా చేసుకుని ప్రజల నుంచి వ్యాపారవర్గాలు నిలువుదోపిడి చేస్తున్నాయి. ఇట్టి నిలువు దోపిడిని నిలువరించి ప్రజలకు జీఎస్టీ 2.0 వలన కలిగే ప్రయోజనాలను తెలియజేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.



**కొత్తగూడెం, ప్రభాతవార్త:**
"వైద్యమో నారాయణ హరి"... అంటే వైద్యుని కనపడే దేవుడితో పోలుస్తారు కానీ మెడికల్ రంగంలో కనపడని ఒక కొత్త కోణం వెలుగులోకి వచ్చింది మనం ఏదైనా అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్తే ఆ ఆస్పత్రి పరిధిలో ఉండే మెడికల్ షాప్ లో లభించే మందులు బయట ఎక్కడ దొరకవు.. ఈ డాక్టర్ దగ్గర తగ్గడం లేదని అదే అనారోగ్యంతో వేరే డాక్టర్ దగ్గరికి వెళ్తే అతని దగ్గర రాసే మందులు కూడా మరి ఎక్కడ దొరకవు ఎప్పుడైనా ఈ విషయాన్ని గ్రహించారా..!! గ్రహిస్తే ఒకే జబ్బుకి వేరు వేరు మందులు ఎలా ఉంటాయి... ఒక డాక్టర్ దగ్గర దొరికిన మందులు వేరే డాక్టర్ దగ్గర ఎందుకు దొరకడం లేదంటూ ఆ కోణంలో ఆలోచిస్తే నమ్మలేని నిజాలు బయటపడుతున్నాయి. ఎందుకంటే మెడికల్ మాఫియా చాప కింద నీరులా ప్రవహిస్తోందని చెప్పక తప్పదు...

# కమర్షియల్ వైద్యులు

**మెడికల్ మాఫియాలో కొత్త కోణం**

**మెడిసిన్ కంపెనీలకు బ్రాండ్ అంబాసిడర్లుగా కొత్త రూపం**

**ప్రముఖ కంపెనీల నుండి ఏడాదికి లక్షల్లో**

**ఒకచోట దొరికే మందులు మరోచోట దొరకవు**

**మెడికల్ రంగంలో అవాక్కయ్యే నిజాలు**

### మెడిసిన్ కంపెనీలకు బ్రాండ్ అంబాసిడర్లుగా కొత్త రూపం

ఇన్ని రోజులు డాక్టర్ దగ్గరికి వెళ్లి ఆయన ఇచ్చే మెడిసిన్ తీసుకొని వాడడమే తెలిసిన ప్రజలకు అసలు మెడిసిన్ కంపెనీలతో ఆసుపత్రికి ఏం సంబంధం ఉంటుందో తెలియజెప్పేందుకే ఈ చిన్న ఉదాహరణ...

ఒకే జబ్బుకి వేరువేరు కంపెనీల మందులు ఏ ఆసుపత్రికి వెళితే అక్కడ డాక్టర్ రాసే మందులు ఇవ్వడం ఆ మందుల చీటీతో బయట వెళ్లిన ఎక్కడ ఆ మందులు దొరక్క పోవడం వెనుక అసలు నిజం ఏంటంటే సదరు మెడిసిన్ కంపెనీలతో వైద్యులకు ఏడాదికి సుమారు 5 లక్షల వరకు కాంట్రాక్ట్ ఉంటుంది అందుకే ఒక వైద్యుడు దగ్గర దొరికిన మందులు వేరే ఆసుపత్రిలో దొరకదు అలా ఏడాదిలోపు



# ప్రజల డబ్బు.. అధికారుల ఆటలు

**ఖమ్మం కార్పొరేషన్‌లో వర్క్‌షాప్ నిర్మాణం:**

**పారదర్శకతకు దారి లేదా అవినీతికి కొత్త వేదిక?**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త, సెప్టెంబర్ 30: ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో వర్క్‌షాప్ నిర్మాణం చివరికి మొదలైంది. 15వ ఆర్థిక సంవత్సరం నిధుల కింద రూ.1.9 కోట్లతో ఈ నిర్మాణం చేపడుతున్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే



కార్పొరేషన్ వాహనాలు - చెత్త వాహనాలు, వాటర్ ట్యాంకర్లు, మినీ లారీలు, లోడింగ్ ఆటోలు, ట్రాక్టర్లు - అన్నీ స్వయంగా కార్పొరేషన్ ఆధ్వర్యంలోనే మరమ్మతు అవుతాయి.

# కమర్షియల్ వైద్యులు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆ మెడిసిన్ కంపెనీల మందులను ఎక్కువ సేల్స్ చేస్తే వచ్చేయడానికి మరింత పెంచి ఇస్తారన్నట్లు చాలామందికి తెలిసిన రహస్యం అందుకే ఎవరైనా అనుమానం వచ్చి వేరే డాక్టర్ గారు ఈ మందులు ఇవ్వారు ఇక్కడ ఏంటి ఇలా జరుగుతున్నాయి అంటే కంపెనీలు ఒకటే పేరు మాత్రమే మార్చారు ఇవి చేసే పని కూడా అదే దీనిని వాడిన సరిపోతుంది గాని చాలావరకు సర్ది చెబుతున్నారు.

**మెడికల్ రంగంలో అవాక్కయ్యే నిజాలు**

ఎవరైనా వ్యాపారం మొదలుపెడితే పెట్టుబడి కి మించి లాభం వస్తే ఆనందం మరింత అభివృద్ధి చెందుతుంది అని తెలుస్తుంది కానీ ఎలాంటి పెట్టుబడి లేకుండా మొత్తం లాభాలు వచ్చే రంగం ఏదైనా ఉందంటే అది వైద్యరంగమే అని చెప్పక తప్పదు అంటూ పలువురు చర్చించుకుంటున్నారు ఎందుకంటే డాక్టర్ గారిని కన్సల్ట్ కావాలంటే కనీసం 200 ఫీజు చెల్లించుకోవాలి ఇక మందులు రాశారంటే వేలకు వేలే ఏదైనా పెద్ద రోగం వచ్చి ఆసుపత్రిలో చేరితే ఇంక లక్షలు పెట్టక తప్పదు ఇలా కనపడకుండానే ఆసుపత్రిలో వసులు జరుగుతున్నట్లు పలు ఆరోపణలు వస్తున్నాయి. మెడికల్ రంగంలో కనపడని కొత్త కోణంలో ఈ దందా కొనసాగుతోంది.

# ప్రజల డబ్బు - అధికారుల ఆటలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఇప్పటి వరకు పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉండేది. వాహనం పాడైతే ప్రైవేట్ మెకానిక్ దగ్గరకు తరలించేవారు. ఆ తర్వాత బిల్లులు మాత్రం పెద్ద ఎత్తున వసూలు అయ్యేవి. బిల్లులు నిజంగా ఎం? పనులు ఎక్కడ జరిగాయి? ఎవరికి ఎంత చెల్లించారు? అనే ప్రశ్నలకు సమాధానాలు చాలా అరుదుగా దొరికేవి. ఈ ఆటలో మెకానిక్‌లు, కాంట్రాక్టర్లు మాత్రమే కాదు, కొంతమంది అధికారులు కూడా లాభపడుతున్నారన్న ఆరోపణలు పలుమార్లు వినిపించాయి. ఈ నేపథ్యంలోనే వర్క్‌షాప్ అవసరం అనిపించి ఆరు ఏడు సంవత్సరాల క్రితం ప్రతిపాదన వచ్చింది. కానీ అప్పట్లో నిధుల సమస్య, వల్ల వాయిదా పడింది. ఇప్పుడు ఆలస్యమైనా ఆ కల నిజం కాబోతోంది.

**వర్క్‌షాప్ వల్ల లాభాలు ఏమిటి?**

1. కార్పొరేషన్ వాహనాలు స్వయంగా రిపేర్ అవుతాయి.
2. బిల్లుల ముసుగులో జరిగే దోపిడీకి చెక్ పడుతుంది.
3. మరమ్మతులు వేగంగా పూర్తవుతాయి.
4. పౌర సేవలు నిలిచిపోకుండా కొనసాగుతాయి.
5. ఖర్చు తగ్గి, పారదర్శకత పెరుగుతుంది.

ఇవి అధికారుల మాటల్లో లాభాలు. కానీ అసలు ప్రశ్న మాత్రం ఇంకా జవాబు కోసం ఎదురుచూస్తూనే ఉంది.

**ఎన్ని వాహనాలు ఉన్నాయి? ఎందుకు చెప్పడం లేదు?**

ప్రస్తుతం కార్పొరేషన్ వద్ద ఎన్ని వాహనాలు పనిచేస్తున్నాయి? ఎన్ని పాడై డిపోలో నిలిచిపోయాయి? ఎన్ని రోజువారీగా రోడ్లపై తిరుగుతున్నాయి? అనే ప్రాథమిక లెక్కలు ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉంది. కానీ ఒక అధికారి వద్ద ఈ ప్రశ్న ఉంచితే “ఈరోజు చెప్పడం కుదరదు, పని లో ఉన్నాం” అని నిరక్ష ్యంగా సమాధానం ఇచ్చారు.ఇది కేవలం ఒక సమాధానం కాదు – ప్రజలకు అవసరమైన సమాచారాన్ని ఇవ్వడానికి అధికారులలో ఉన్న నిర్లక్ష్యం, దాచిపెట్టే సంస్కృతి బహిర్గతం. ప్రజల డబ్బుతో కొనుగోలు చేసిన వాహనాల లెక్కలు చెప్పడంలో కూడా ఇంత వెనకడుగు ఎందుకు? వాస్తవ లెక్కలు బయటపడితే, గతంలో చూపిన బిల్లుల నిజం బహిర్గతమవుతుందేమో అన్న భయం అధికారుల మనసుల్లో ఉందా?ప్రజల అనుమానాలు పెరుగుతున్నాయి

**స్థానికులు స్పష్టంగా అంటున్నారు:**

ఇప్పటి వరకు వాహనాల రిపేర్ పేరుతో కోట్లల్లో ఖర్చు చూపించారు.కొత్త వర్క్‌షాప్ పెడుతున్నాం అంటున్నారు, కానీ వాహనాల సంఖ్య చెప్పడానికి కూడా అధికారులు వెనకడుగు వేస్తున్నారు.ఈ ధోరణి చూస్తుంటే వర్క్‌షాప్ కూడా పాత అవినీతికి కొత్త వేదిక అవుతుందేమో అన్న అనుమానం మాకు వస్తోంది.

**కార్మికుల అభిప్రాయాలు**

మున్సిపల్ కార్మికులు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వాహనాలు తరచుగా పాడైపోవడం వల్ల పౌర సేవలు నిలిచిపోతున్నాయని, కొత్త వర్క్‌షాప్ వల్ల సమస్యలు తగ్గుతాయని చెబుతున్నారు. కానీ అధికారుల వైఖరి మారకపోతే దీని ప్రయోజనం తక్కువేనని వారు అభిప్రాయపడుతున్నారు.

**ఎడిటోరియల్ ధోరణి – నిరక్ష ్యం మీద సంధానం ఎప్పుడు?**

ఒక విషయం మరచిపోవద్దు – కార్పొరేషన్ డబ్బు అనేది అధికారులది కాదు. అది ప్రజల పన్నుల రూపంలో వచ్చిన డబ్బు. ఆ డబ్బుతోనే వాహనాలు కొనుగోలు అవుతున్నాయి, వాటితోనే సేవలు అందిస్తున్నారు. అలాంటి డబ్బుకు లెక్కలు చెప్పకపోవడం, వాహనాల సంఖ్య చెప్పడానికి కూడా భయపడటం – ఇది క్షమించరాని నిర్లక్ష్యం.

పారదర్శకత కోసం కొత్త వర్క్‌షాప్ కట్టడం ఒక అడుగు. కానీ అసలు పారదర్శకత అనేది సమాచారం ఇవ్వడంలో ఉంటుంది. లెక్కలు చెప్పడంలోనే వెనకడుగు వేసే అధికారులు ఉన్నంత కాలం, కొత్త వర్క్‌షాప్ కూడా పాత అవినీతి కొత్త వేదికగా మారిపోవడం ఖాయం.మొత్తానికి, ఖమ్మం కార్పొరేషన్‌లో వర్క్‌షాప్ నిర్మాణం ఒక అవసరం. కానీ దానికంటే పెద్ద అవసరం – ప్రజల డబ్బు ఖర్చు ఎక్కడ, ఎలా జరుగుతోందో చెప్పగలిగే ధైర్యం అధికారులలో రావడం. వర్క్‌షాప్ నిర్మాణం కాదు, నిరక్ష ్యం నిర్మూలన ఖమ్మం కార్పొరేషన్‌కు అత్యవసరం.

# ఉప్పొంగిన గోదావరి

**-రెండవ ప్రమాద హెచ్చరిక జారీ**

**-నేడు తగ్గుముఖం**

**-మరో నాలుగు రోజుల అనంతరం స్వల్పంగా పెరుగుదల**

**-గోదావరి కరకట్ట ప్రదేశాలను పరిశీలించిన సబ్ కలెక్టర్**






భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం వద్ద గోదావరి నది ఉప్పొంగింది. సోమవారం మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయిలో రాత్రి 9 గంటలకు 46.40 అడుగులు ఉన్న గోదావరి నీటిమట్టం మూడవ ప్రమాద హెచ్చరిక దిశగా అనూహ్యంగా పెరుగుతూ వచ్చింది. అర్ధరాత్రి 12 గంటలకు 47.10 అడుగులు, 1 గంటకు 47.30 అడుగులు ఉండగా తెల్లవారుజామున 3.30 గంటలకు 48 అడుగులు చేరుకోవడంతో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్‌శ్రేష్ఠ రెండవ ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. 4 గంటలకు 48.10 అడుగులు ఉండగా, 5 గంటలకు 48.30 అడుగులు, 6 గంటలకు 48.50 అడుగులు, 7 గంటలకు 48.70 అడుగులు, 8 గంటలకు 48.80 అడుగులు, 9 గంటలకు 49.10 అడుగులు, 10 గంటలకు 49.20 అడుగులు, 11 గంటలకు 49.40 అడుగులు, 12 గంటలకు 49.60 అడుగులు, మధ్యాహ్నం 1 గంటకు 49.60 అడుగులు, 2 గంటలకు 49.70 అడుగులు, 3 గంటలకు 49.80 అడుగులు, సాయంత్రం 4 గంటలకు 49.90 అడుగులు, 5 గంటలకు 50 అడుగులకు చేరుకుని నిలకడగా ప్రవాహం సాగుతూ 12,51,999 క్యూసెక్కుల వరద నీరు దిగువకు పయనమవుతుంది. కాగా నేడు ఉదయం నుంచి క్రమంగా తగ్గుముఖం పడుతుందని, అనంతరం మరో నాలుగు రోజుల అనంతరం స్వల్పంగా పెరిగే అవకాశాలు ఉన్నాయని సంబంధిత అధికారులు అంచనాకు వస్తున్నారు. రెండవ ప్రమాద హెచ్చరిక విడుదల కాగానే భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్‌శ్రేష్ఠ అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. గోదావరి కరకట్ట ప్రదేశాల వద్ద గల వరద ఉధృతిని సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముంపు ప్రాంతాల ప్రజలు మరియు భద్రాచలం పట్టణం యొక్క ప్రజల యొక్క భద్రత మా ముందున్న ప్రాధాన్యత అని, అందుకు ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ గోదావరిలోకి దిగి స్నానం చేయరాదని, వరద నీరు ప్రవహిస్తున్న వంతెనలు చెరువులు వాగులు, కాలువల వద్దకు వెళ్లకూడదని, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి వచ్చే భక్తులు గోదావరి పరిసర ప్రాంతాలలో మరియు కరకట్ట, స్నాన ఘట్టాల వద్ద సరదాగా సెల్ఫీలు లేదా వీడియోలు షూట్ చేయడానికి వెళ్లి ప్రమాదం కొని తెచ్చుకోవద్దని అన్నారు. ప్రజలు నది తీరాలకు దూరంగా ఉండి అధికారులు అందించే సలహాలు, సూచనలు పాటించాలని, ఏమైనా అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు ఈ ఫోన్ నెంబర్లకు తెలియజేయాలని అన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయం భద్రాచలం 08743232 444, వరదల కంట్రోల్ రూమ్ 7981219425, జిల్లా కలెక్టర్ కార్యాలయం పాల్వంచ 08744241950, ఐటీడీఏ కార్యాలయం భద్రాచలం 7995268352 వరదల కంట్రోల్ రూమ్ లకు సమాచారం అందించాలని అన్నారు. ముంపు ప్రాంత ప్రజల కొరకు అధికారులు 24 గంటలు సేవలందించడానికి సిద్ధంగా ఉన్నారని, వరద ఉధృతి ఎక్కువైతే ముంపునకు గురి అయ్యే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడానికి అధికారులు పునరావాస కేంద్రాలను కూడా సిద్ధం చేయడం జరిగిందని అన్నారు. గోదావరి కరకట్ట ప్రదేశాలలో హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు ఎవరు కరకట్ట ప్రదేశాలకు వెళ్లకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గందరగోళం

**(మొదటి పేజీ తరువాయి..)**

**-తగ్గిన జీఎస్టీ రేట్ల పట్టిక ఎక్కడ ..?**

జీఎస్టీలో కేంద్ర ప్రభుత్వ సంస్కరణలు ప్రారంభించి వారం రోజులు అయినా నేటికి భద్రాచలంలో కానీ, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో కానీ తగ్గిన జీఎస్టీ స్లాట్ల వివరాలను, వాటి పరిధిలో వచ్చే వస్తువుల వివరాలను తెలియజేసే రేట్ల పట్టిక మచ్చుకైనా ఏ ఒక్క షాపుల ముందు లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ప్రభుత్వం నుంచి ఎటువంటి వస్తువుపైన అయినా రేపటి నుంచి రేట్లు పెంచుతామని ప్రకటిస్తే నాటి నుండే బోర్డులు రాసి మరి ప్రదర్శించే వ్యాపార వర్గాలు ప్రజలు అనునిత్యం వాడుకునే అనేక నిత్యావసర వస్తువులపై ట్యాక్స్ ను పూర్తిగా తొలగించినా నేటికి పాత పద్ధతి ప్రకారమే జీఎస్టీలు వసూలు చేస్తున్నారని ప్రజల ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. కొంత అవగాహన ఉన్న ప్రజలు ఇదేమిటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దసరా కానుకగా పన్నులు తగ్గించామని, ప్రతి పేదింటిలో దసరా పండుగ ఆనందోత్సాలు కనపడాలని చెబుతుంటే మీరు ఈ విధంగా దోచుకోవడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. ఇటువంటి వారిపై వ్యాపారవర్గాలు ఎదురు దాడికి దిగుతూ మేము జీఎస్టీ పాత రేట్లు అమలులో ఉండగా కొనుగోలు చేశాము .. మేము నష్టపోవాలా .. కొంటే కొనండి ... లేదంటే లేదు అంటు హుకూం జారీ చేస్తున్నారు. ఈ తతంగం అంతా మాకు సంబంధం లేదు అన్నట్లుగా జీఎస్టీ అధికారులు చోద్యం చూస్తున్నారు.

**-జీఎస్టీలో పారదర్శకత ఏది ?**

జీఎస్టీని పకడ్బందీగా అమలు చేస్తూ ప్రజలు దోపిడికి గురికాకుండా అటు వ్యాపార వర్గాలపై పర్యవేక్షణ చేస్తూ ప్రభుత్వ ఆదాయ మార్గాలు పెంచాల్సి న జీఎస్టీ అధికారుల జాడ ఎక్కడని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దసరా కానుకగా ప్రజలకు ఉపయోగకరమైన జీఎస్టీలో పన్నుల శాతాన్ని తగ్గిస్తూ ప్రభుత్వం తీసుకున్ననిర్ణయాన్ని అమలు చేయడంలో జీఎస్టీ అధికారులు నిర్లక్ష్యత వహిస్తూ వ్యాపార వర్గాల కొమ్ము కాస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. జీఎస్టీ పారదర్శకంగా అమలు చేయడంలో అధికారులు విఫలం అయ్యారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల ఆశీస్సులు ఉండగా మమ్మల్ని ప్రశ్నించే వారు ఎవరు అన్నట్లుగా వ్యాపారవర్గాలు సామాన్య ప్రజలను దోచేస్తున్నాయని వాపోతున్నారు. ఇప్పటికైనా జీఎస్టీ అధికారులు స్పందించి జీఎస్టీలో ఇచ్చిన వ్యత్యాసాలను పట్టి రేట్ల జాబితాను షాపుల వద్ద ప్రదర్శింపజేసేలాని ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో వ్యాపార వర్గాలతో జీఎస్టీ అధికారులు లోపాయికారి ఒప్పందాలు కుదుర్చుకునేయనే భావనకు వచ్చి ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని ప్రజాసంఘాలు హెచ్చరిస్తున్నాయి.

# కోటి విలువ గల గంజాయి పట్టివేత

**ఒకరు అరెస్ట్ ముగ్గురు పరారి**

**వివరాలు వెల్లడించిన సిఐ సతీష్**

**బూర్గంపహాడ్, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**



బూర్గంపహాడ్ మండల పరి పరిధిలోని మోరంపల్లి బంజర గ్రామ శివారు నందు సోమవారం బూర్గంపహాడ్ ఎస్సై మేడ ప్రసాద్ తన సిబ్బంది తో కలిసి సుమారు కోటి 246,500 విలువగల 24 కేజీల గంజాయిని కారు లు తరలిస్తుండగా పట్టుకొని ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి పాల్వంచ సిఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం చింతూరు నుండి హర్యానాకు హెచ్ఆర్ 33బి 6330 కారులో అక్రమంగా గంజాయి తరలిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై ప్రసాద్ తన సిబ్బందితో కలిసి మోరంపల్లి బంజర గ్రామం వద్ద పట్టుకున్నారు కారును స్వాధీనం చేసుకుని నిందితుని వద్ద నుండి సుమారు 204.930 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు హర్యానా రాష్ట్రానికి చెందిన సంజీవ్ కుమార్ తన కారు యజమాని అయిన ప్రిన్స్ కుమార్ ఆదేశాల ప్రకారం ఆంధ్ర రాష్ట్రం చింతూరు వైపు వెళ్లి అక్కడ ప్రధానకార లఖన్ అంతాల్ అనే ఇద్దరు వ్యక్తుల వద్ద గంజాయి కార్లు లోడ్ చేసుకొని తిరిగి హర్యానా వెళుతుండగా పట్టుబన్నామని తెలియజేశారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని అన్నారు మిగిలిన ముగ్గురు మెంతులు పరారీలో ఉన్నారని తెలిపారు. సుమారు పోటీలు రూపాయలు విలువగల గంజాయిని పట్టుకున్న ఎస్సై మేడా ప్రసాద్ ను సిబ్బందిని అభినందించారు.ఈ సమావేశంలో ఎస్సై మేడాప్రసాద్ అదనపు ఎస్ఐ నాగభిక్షం, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీని సద్వినియోగం చేసుకోవాలి



*హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30:*

అనుముల మండలంలోని నిరక్షరాస్యులు, చదువులు మధ్యలో ఆపివేసిన వారు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీలో చేరి పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదువును అభ్యసించవచ్చని అనుముల మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవ తరగతి ఇంటర్ సర్టిఫికెట్లు పొందుతూ చిరు ఉద్యోగులు ప్రమోషన్లు పొందవచ్చని, ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా పొందిన సర్టిఫికెట్లు రెగ్యులర్గా పొందిన సర్టిఫికెట్లతో సమానం అన్నారు. పదో తరగతిలో చేరడానికి కనీస వయసు 14 సంవత్సరాలు, ఇంటర్మీడియట్లో చేరుటకు కనీస వయస్సు 15 సంవత్సరాలను ఒకే సంవత్సరంలో ఇంటర్మీడియట్ పూర్తి చేయవచ్చని తెలిపారు. పదో తరగతికి 1500, ఇంటర్మీడియట్ కు 2000 రూపాయల ఫీజు ఉంటుందని ఆసక్తిగల విద్యార్థులు 7993354853 నెంబర్ ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ రామదుర్గారెడ్డి, ఎంపీడీవో సుజాత, ఏపిఎం లక్షీ మ్మనారాయణ, ప్రధానోపాధ్యాయులు దాస వెంకన్న, నాగిరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు



*హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30:*

హాలియా మున్సిపాలిటీలో ఆయా మండపాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారు మంగళవారం దుర్గాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా హాలియా బస్టాండ్ వద్ద ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారు వద్ద అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా హాలియా స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారి వద్ద నిత్య చండీ హోమం నిర్వహించి అనంతరం కుకుడాల చంద్రమోళి జ్ఞాపకార్థం కుమారుడు కుకుడాల సాయి ప్రకాష్ సౌజన్యంతో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో చవ్వాకుల రాజు, వద్దే సతీష్ రెడ్డి, గడ్డం సోము, రావులపాటి ఎల్లయ్య, వర్కాల సుధాకర్ రెడ్డి బాలకృష్ణ, ప్రభాకర్, నవీన్, సైదులు క్రాంతి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

*ఇల్లందు టౌన్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:*



పట్టణంలోని జగదాంబ సెంటర్ లో ఉదయం విద్యుత్ షాక్ తో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం జరిగింది. జగదాంబ సెంటర్ లోని ఓ ఇంట్లో సోలార్ ప్యానల్స్ క్రింది నుండి పైకి తరలించే క్రమంలో ఆ ప్యానల్ కు హై టెన్షన్ విద్యుత్ వైర్ తగలడంతో మాజీ సహారా మేనేజర్ రామాంజనేయులు (50) అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా 108 ద్వారా ప్రభుత్వ మార్చురీకి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వైరా మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

*తల్లాడ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*

వైరా మార్కెట్ కమిటి నూతన చైర్మన్ బోళ్ళ రంగారావు, వైస్ చైర్మన్ కాపా సుధాకర్‌లను మండల కాంగ్రెస్ నాయకులు మర్సకట్ల బాబురావు సన్మానించారు. ఈ సందర్భంగా మార్కెట్ పరంగా రైతులకు ఉపయోగపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పైడిపల్లి రవి, తాళ్ళ వెంకటేశ్వర్లు, షేక్ జమాల్ పాల్గొన్నారు.

## కోట మైసమ్మ తల్లి ఆలయంలో పూజలు

*తల్లాడ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*



కోట మైసమ్మ తల్లి ఆలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రుల 9వ రోజు కార్యక్రమంలో భాగంగా అమ్మవారిని అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్ లగడపాటి నెహ్రూ, మాధవిల ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.


## మండల వ్యాప్తంగా ఘనంగా బతుకమ్మ వేడుకలు



*కామేపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువతు లు, మహిళలంతా బతుకమ్మల చుట్టూ చేరి ఆటపాటలతో వేడుకల్లో పాల్గొన్నారు. కామేపల్లి, గోపాలపురం, రామకృష్ణాపురం, ఊట్కూరు, తాళ్ల గూడెం, మద్దులపల్లి, ముచ్చర్ల తదితర గ్రామాల్లో ఘనంగా సంబరాలు నిర్వహించారు. గౌరమ్మను తలుస్తూ తమ సుఖదుఃఖాలను పాటల రూపంలో పాడారు. పలు చోట్ల డీజేలు ఏర్పాటు చేశారు. మహిళలకు పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఖిపూలను పూజించే గొప్ప సంస్కృతికి నెలవు, సామూహిక జీవన విధానానికి, కష్టసుఖాలను కలిసి పంచుకునే ప్రజల ఐక్యతకు బతుకమ్మ నిదర్శనం. ప్రజల సాంస్కృతిక వైభవం, మహిళల ఐక్యతను చాటి చెప్తుంది. ఈ వేడుకల్లో ముచ్చర్ల మాజీ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, తాళ్ల గూడెం గ్రామానికి చెందిన తెల్లబో యిన అరుణ, వెగ్గలం లలితమ్మ, వెగ్గలం సత్యనారాయణ, అజ్మీర కుమార్, జాలే శ్రీను యాదవ్, సీనియర్ జర్నలిస్ట్ కోటగిరి రాము, నాగు బండి హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

## శరన్నవరాత్రి ఉత్సవాల్లో బాలికల పూజలు



*కామేపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :*

ఖి దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కామేపల్లి ఎంపీ సెంటర్ లో అమ్మవారికి బాలికలు అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్ర దాయబద్ధంగా మంగళవారం పూజలు నిర్వహించారు. బాలికలను దేవతా స్వరూ పంగా భావించి బాలికల పూజ నిర్వహిం చారు. అదేవిధంగా ఉత్సవ కమిటీ కన్వీ నర్ మహంకాళి రామ నరసయ్య, మహం కాళి వినయ్, సీనియర్ జర్నలిస్ట్ కోటగిరి రాము దంపతులు, నాగు బండి హను మంతరావు, గాదెసత్యం తదితరులు కూడా శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించడం జరిగింది.



## నేరాలు-దారుణాలు

## పల్లిపాడు ఏన్కూర్ రోడ్డుకు మరమ్మతు చేపట్టాలి

*కొణిజర్ల సెప్టెంబర్ 30 ప్రభాత వార్త:*

మండల పరిధిలో నుండి ఖమ్మం సత్తుపల్లి జాతీయ రహదారికి, అనుసంధానంగాపల్లిపాడు నుంచి ఏన్కూర్ మీదుగా ఏలూరు ప్రధాన రహదారి కాస్త పూర్తిగా గుంతల రహదారిగా మారి తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో తక్షణమే ఆర్అండ్ బి శాఖ అధికారులు స్పందించాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మంగళవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూదెబ్బతిన్న ప్రధాన రహదారికి మరమ్మతులు చేపట్టి గుంతలను పూడ్చకపోతే ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని ఆయన హెచ్చరించారు. ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు గుంతల్లో ఇరుక్కొ నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా కూడా, సంబందించిన అధికారులు స్పందించకపోవడం శోచనీయమని అన్నారు. మండలానికి చెందిన పలు గ్రామాల ప్రజలు ఈ రహదారి గుండా ప్రయాణానికి భయపడే పరిస్థితి నెలకొన్నదని, ఈ విషయం ప్రజలు తమకు ఆవేదనగా తెలిపి, తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, లేకపోతే రహదారి మరమ్మతుల కోసం తీవ్ర ఆందోళనలు చేపట్టక తప్పదని హెచ్చరించారు.

## కరెంట్ షాక్ తో యువకుడు మృతి

*కామేపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:*



కరెంట్ షాక్ తో యువకుడు మృతి చెందిన సంఘటన కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరములు హెడ్ కానిస్టేబుల్ ఏ.ఆనంద్ కుమార్ కథనం మేరకు ఇలా ఉన్నాయి. మాలోత్ నవీన్ (25) ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ తిరగ డం లేదని దానిని సరి చేసేందుకు ప్రయ త్నిస్తుండగా సీలింగ్ ఫ్యాన్ వైర్లు ఇంటి రే కులకు ఆనుకొని ఉండడంతో ప్రమాదవ శాత్తు కరెంట్ షాక్ గురై అక్కడకక్కడే మృ తి చెందాడు. ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ మృతుని భార్య మాలోత్ నందిని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి ఎస్సై బి.సాయికుమార్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ ఆనంద్ కుమార్ మంగళవారం తెలిపారు.

## తహశీల్దార్‌ని సన్మానించిన గోల్డ్ షాప్ నిర్వాహకులు



*తల్లాడ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*

తల్లాడ తహశీల్దార్ కరుణాకర్‌రెడ్డిని గోల్డ్ షాప్ నిర్వాహకులు సన్మానించారు. ఇటీవల తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన కరుణాకర్‌రెడ్డిని రాయల గోవిందరావు, బాజోజు చంద్రశేఖర్‌రావు, ఎర్రి నరసింహారావు, శ్రీనివాసరావు సన్మానించిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ ఖాజా మొయినుద్దీన్ పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదిస్తున్న నాయకులు...



*తల్లాడ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*

కాంగ్రెస్ నాయకుడు మర్సకట్ల బాబురావు మనుమడు జున్ను జన్మదినం సందర్భంగా నాయకులు ఆశీర్వదించారు. అంబేద్కర్ నగర్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పైడిపల్లి రవి, బొలెద్దుల, తాళ్ళ వెంకటేశ్వర్లు, షేక్ జమాల్ పాల్గొన్నారు.

# కమర్షియల్ "వైద్యులు"...

- మెడికల్ మాఫియాలో కొత్త కోణం...
- మెడిసిన్ కంపెనీలకు బ్రాండ్ అంబాసిడర్లుగా కొత్త రూపం
- ప్రముఖ కంపెనీల నుండి ఏడాదికి లక్షల్లో
- ఒకచోట దొరికే మందులు మరోచోట దొరకవు
- మెడికల్ రంగంలో అవాక్కయ్యే నిజాలు

**కొత్తగూడెం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**

"వైద్యమో నారాయణ హరి"... అంటే వైద్యుని కనపడే దేవుడితో పోలుస్తారు కానీ మెడికల్ రంగంలో కనపడని ఒక కొత్త కోణం వెలుగులోకి వచ్చింది మనం ఏదైనా అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్తే ఆ ఆస్పత్రి పరిధిలో ఉండే మెడికల్ షాప్ లో లభించే మందులు బయట ఎక్కడ దొరకవు.. ఈ డాక్టర్ దగ్గర తగ్గడం లేదని అదే అనారోగ్యంతో వేరే డాక్టర్ దగ్గరికి వెళ్తే అతని దగ్గర రాసే మందులు కూడా మరి ఎక్కడ దొరకవు ఎప్పుడైనా ఈ విషయాన్ని గ్రహించారా..!! గ్రహిస్తే ఒకే జబ్బుకి వేరు వేరు మందులు ఎలా ఉంటాయి... ఒక డాక్టర్ దగ్గర దొరికిన మందులు వేరే డాక్టర్ దగ్గర ఎందుకు దొరకడం లేదంటూ ఆ కోణంలో ఆలోచిస్తే నమ్మలేని నిజాలు బయటపడుతున్నాయి. ఎందుకంటే మెడికల్ మాఫియా చాప కింద నీరులా ప్రవహిస్తోందని చెప్పక తప్పదు...

### - మెడిసిన్ కంపెనీలకు బ్రాండ్ అంబాసిడర్లుగా కొత్త రూపం

ఇన్ని రోజులు డాక్టర్ దగ్గరికి వెళ్లి ఆయన ఇచ్చే మెడిసిన్ తీసుకొని వాడడమే తెలిసిన ప్రజలకు అసలు మెడిసిన్ కంపెనీలతో ఆసుపత్రికి ఏం సంబంధం ఉంటుందో తెలియజెప్పేందుకే ఈ చిన్న ఉదాహరణ... ఒకే జబ్బుకి వేరువేరు కంపెనీల మందులు ఏ ఆసుపత్రికి వెళితే అక్కడ డాక్టర్ రాసే మందులు ఇవ్వడం ఆ మందుల చీటీతో బయట వెళ్లిన ఎక్కడ ఆ మందులు దొరక్క పోవడం వెనుక అసలు నిజం ఏంటంటే సదరు మెడిసిన్ కంపెనీలతో వైద్యులకు ఏడాదికి సుమారు 5 లక్షల వరకు కాంట్రాక్ట్ ఉంటుంది అందుకే ఒక వైద్యుడు దగ్గర దొరికిన మందులు వేరే ఆసుపత్రిలో దొరకదు అలా ఏడాదిలోపు ఆ మెడిసిన్ కంపెనీల మందులను ఎక్కువ సేల్స్ చేస్తే వచ్చేయడానికి మరింత పెంచి ఇస్తారన్నట్లు చాలామందికి తెలిసిన రహస్యం అందుకే ఎవరైనా అనుమానం వచ్చి వేరే డాక్టర్ గారు ఈ మందులు ఇచ్చారు ఇక్కడ ఏంటి ఇలా జరుగుతున్నాయి అంటే కంపెనీలు ఒకటే పేరు మాత్రమే మార్చారు ఇవి చేసే పని కూడా అదే దీనిని వాడిన సరిపోతుంది గాని చాలావరకు సర్ది చెబుతున్నారు.

### - మెడికల్ రంగంలో అవాక్కయ్యే నిజాలు

ఎవరైనా వ్యాపారం మొదలుపెడితే పెట్టుబడి కి మించి లాభం వస్తే ఆనందం మరింత అభివృద్ధి చెందుతుంది అని తెలుస్తుంది కానీ ఎలాంటి పెట్టుబడి లేకుండా మొత్తం లాభాలు వచ్చే రంగం ఏదైనా ఉందంటే అది వైద్యరంగమే అని చెప్పక తప్పదు అంటూ పలువురు చర్చించుకుంటున్నారు ఎందుకంటే డాక్టర్ గారిని కన్సల్ట్ కావాలంటే కనీసం 200 ఫీజు చెల్లించుకోవాలి ఇక మందులు రాశారంటే వేలకు వేలే ఏదైనా పెద్ద రోగం వచ్చి ఆసుపత్రిలో చేరితే ఇంక లక్షలు పెట్టక తప్పదు ఇలా కనపడకుండానే ఆసుపత్రిలో వసులు జరుగుతున్నట్లు పలు ఆరోపణలు వస్తున్నాయి. మెడికల్ రంగంలో కనపడని కొత్త కోణంలో ఈ దందా కొనసాగుతోంది.

## ఇచ్చేదే తక్కువ.. మళ్ళీ అందులో నిర్లక్ష్యం...

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**



సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ప్రభుత్వం మరియు సింగరేణి యాజమాన్యం ప్రకటించిన చాలీచాలని బోనస్ 5500 వెంటనే కాంట్రాక్టు కార్మికులకు చెల్లించాలని సిఐటియు సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం కొత్తగూడెం బ్రాంచ్ నాయకులు భూక్య రమేష్ డిమాండ్ చేశారు. స్థానిక కాంట్రాక్టు కార్మికుల పని ప్రాంతాల్లో జీతాలు వెంటనే చెల్లించాలని ప్రకటించిన బోనస్ వెంటనే కార్మికుల ఖాతాలో వేయాలని నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా భూక్య రమేష్ మాట్లాడుతూ... కాంట్రాక్టు కార్మికులకు బోనస్ 20000 ఇవ్వాలని పోరాటం చేస్తున్నప్పటికీ అట్టి విషయాన్ని పెడచెవిన పెడుతున్న యాజమాన్య, ప్రభుత్వ వైఖరి సరైనది కాదన్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల శ్రమ పట్ల గౌరవం లేకపోవడంతో వారి శ్రమను గుర్తించకపోవడం వల్ల నిర్లక్ష్యానికి గురవుతున్నారని ఆయన విమర్శించారు. సింగరేణి అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ప్రకటించిన 5500 బోనస్ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

## ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

**కొత్తగూడెం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**







ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. రెండవ సాధారణ ఎన్నికలు (జడ్పిటిసి, ఎంపీటీసీ మరియు గ్రామ పంచాయతీ) నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు మరియు ఎన్నికల నిర్వహణపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల అభ్యర్థుల ఖర్చుల నమోదు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తదితర అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు అందజేశారు. ప్రతి అభ్యర్థి ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించి ప్రతి అభ్యర్థికి సమాన హక్కులు కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులకు ఎన్నికల ప్రవర్తన నియమావళిపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో జరిగే రాజకీయ సమావేశాలు, సభలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు, కరపత్రాల పంపిణీ, వీఐపీలు పాల్గొనే బహిరంగ సభలు తదితర కార్యకలాపాలు నిషితంగా పరిశీలించబడతాయని, వాటికి అయ్యే ఖర్చులు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం అభ్యర్థి ఖాతాలో నమోదు చేస్తామని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీలు ఎన్నికల అధికారికి సమాచారం ఇవ్వకుండా ఎన్నికలకు సంబంధించిన ఎలాంటి ముద్రణలు చేయరాదని, ఎన్నికల ఫ్లెక్సీలపై ముద్రిస్తున్న వారి ఫోన్ నెంబర్ తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల సమావేశాలు నిర్వహించుకునేందుకు అనుమతులు తప్పనిసరి అన్ని పార్టీలు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని సూచించారు. అలాగే, ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థనా స్థలాలలో రాజకీయ సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీ ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ, ఎన్నికల నిర్వహణపై వచ్చిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డిప్యూటీ జెడ్పీ సీఈవో కొండూరు చంద్రశేఖర్, డివిజనల్ పంచాయతీ అధికారి సుధీర్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అజ్మీర సురేష్, భారతీయ రాష్ట్ర సమి తి అనుదీప్, సిపిఐ పార్టీ శ్రీనివాస్, భారతీయ జనతా పార్టీ నోముల రమేష్, సిపిఐ ( ఎం) సత్యనారాయణ మరియు సిపిఐ ( ఎం సి ) గౌరీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మండలములో ఎన్నికల షురూ: ఎమ్మెల్యే జారే

**చంద్రుగొండ ప్రభాతవార్త :** చంద్రుగొండ మండలంలోని ఎన్నికల సందడి మొదలైంది సోమవారం ఎన్నికల షెడ్యూలు విడుదల కావడంతో



మంగళవారం మండలంలో అధికార పార్టీ నాయకులు ఎంపీటీసీ జడ్పిటిసి అభ్యర్థుల ఎంపిక కసరత్తు మొదలైంది త్వరలో జరగబోయే ఎంపీటీసీ జడ్పిటిసి మరియు సర్పంచుల ఎన్నికలవేళ అధికార పార్టీ నాయకులు దూకుడు పెంచారు. ఈనెల 29న ఎన్నికల కోడ్ అమల్లోకి రాగా 30న ఎంపీటీసీ జడ్పిటిసి అభ్యర్థుల ఎంపిక కు ముహూర్తం పెట్టారు. ఇందుకుగాను ఎమ్మెల్యే జారే ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని కాంగ్రెస్ ముఖ్య కార్యకర్త ల సమావేశం చంద్రుగొండ మండలం దామరచర్ల ఎస్సార్ గార్డెన్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయం చైర్మన్ పసుపులేటి వీరబాబు హాజరైనారు ముందుగా మండలంలోని 14 గ్రామపంచాయతీలలో ఉన్న కాంగ్రెస్ ముఖ్య నాయకులను కార్యకర్తలను ఎంపీటీసీ పరిధిలో ఉన్న గ్రామాలను ఎనిమిది గ్రూపులుగా విభజించి వారికి అరగంట సమయం ఇచ్చి మీ అభ్యర్థిని ఎంపిక చేసే అందుకు గ్రామ సమన్వయ కమిటీ ఏర్పాటు చేయాలని తెలిపారు. దీంతో (1) మంగయ్య బంజర వెంకటాయ తండా పోకల గూడెం కలిపి పోకల గూడెం (ఎంపీటీసీ) (2) గానుగుపాడు మరియు రావికంపాడు కలిపి రావికంపాడు (ఎంపీటీసీ) (3) రేపల్లెవాడ తో కలిపి తుంగారం (ఎంపీటీసీ) (4) గుర్రాయి గూడెం మద్దుకూరు కలిపి బెండాలపాడు (ఎంపీటీసీ) (5) చంద్రుగొండ టౌన్ (ఎంపీటీసీ 1) (6) చంద్రుగొండ అయ్యన్నపాలెం తో కలిపి చంద్రుగొండ (ఎంపీటీసీ 2) (7) సీతయ్య గూడెం దామరచర్ల కలిపి దామరచర్ల (ఎంపీటీసీ) ఈ అభ్యర్థుల ఎంపిక చేసే అందుకు గ్రామ సమన్వయ కమిటీ లను ఇద్దరు మహిళలతో కూడి న9 మందితో కమిటీలను ఎంపిక చేసి కమిటీ పేర్లను ఎమ్మెల్యేకు అందజేసినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ ఈ కమిటీలతో పాటు మండల సమన్వయ కమిటీ సభ్యులుగా 1 మాలోత్ బోజ్జ నాయక్..... 2 అంకిరెడ్డి కృష్ణారెడ్డి..... 3 సారేపల్లి శేఖర్.... 4 నల్లమోతు రమణ తో పాటు మండల అధ్యక్షులు గోవిందరెడ్డి మహిళా అధ్యక్షురాలు బడుగు కృష్ణవేణి నీ మండల సమన్వియా కమిటీగా ఎంపిక చేయగా ఈ స్థానిక సంస్థలు ఎన్నికల వరకు ఈ కమిటీల ద్వారానే పార్టీ అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుంది అన్నారు. మీ గ్రామ పంచాయతీలలో ఏ అభ్యర్థి అయితే పార్టీకి లాభం తో పాటు ప్రజలకు దగ్గరగా ఉండి ప్రజా సమస్యల పరిష్కరించే అభ్యర్థులును ఎంపిక చేసే బాధ్యత మీ మీదనే ఉంచాను అన్నారు మీరు ఎంపిక చేసిన అభ్యర్థులను ఎంపీటీసీ జడ్పిటిసి సర్పంచులు అభ్యర్థులను ఎంపిక చేసే బాధిత మీదే అన్నారు. వారిని గెలిపించే బాధ్యత ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తపై ఉందన్నారు మీ మండలంలో సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసి అభ్యర్థి లను ఎంపిక చేసే బాధ్యత మీ మండలం మీ పైనే ఉంచాను.... .కాంగ్రెస్ చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి ఆ అభ్యర్థులను అత్యంత మెజారిటీతో గెలిపించాలని నాయకులకు కార్యకర్తలను ఎమ్మెల్యే ఆదేశించినారు. కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## పవన్ ఐటిఐ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**సారపాక ప్రభాతవార్త :** దసరా శరన్నవరాత్రులలో భాగంగా తాళ్లగోమ్మూరు పవన్ ఐటిఐ వద్ద బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు అధికంగా హాజరయ్యారు. ఈ ఉత్సవాల్లలో శక్తివాహిని గ్రూప్ సభ్యులు అయినటువంటి గడ్డం సుహాసిని, తాటి నీరజ, వుటుకూరి ప్రవీణ, ఉప్పు చైతన్య, అమరపురి వెంకట లక్ష్మి, కోన బేబీ, జక్కుల యమున, తిరుపతి నాగమణి, పోటు శ్యామల, జెట్టి అనిత, కోడూరి మృదుల, పాటి సౌజన్య, పసనాది సంధ్య, తూరుబాక మంగా తదితరులు పాల్గొన్నారు.



## కొంపముంచిన ఫ్రీ బస్..

### - మద్యం మత్తులో మహిళా హల్చల్..

**చుంచుపల్లి, సెప్టెంబర్30 ప్రభాతవార్త:** ఫ్రీ బస్సు తెచ్చిన తంటాలు అంతా ఇంతా కాదు ఏ బస్సు ఎక్కిన ఆధార్ కార్డు పై వెళ్లి రావచ్చు అనుకుందో ఏమో తెలియదు గానీ ఓ మహిళ మాత్రం కొద్దిసేపు వీరంగం సృష్టించిందని చెప్పక తప్పదు. భద్రాద్రి జిల్లా కొత్తగూడెం ప్రాంతంలో మణుగూరు డీలక్స్ బస్సు లో ఆధార్ చూపిస్తూ టికెట్ కొట్టమని మహిళ









హల్చల్ చేసిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. రహదారిపై బస్సు ఎదుట కూర్చుని, మరి కొంత సేపటికి బస్సు కింద కు వెళ్ళి పండుకొని బస్సు ను వెళ్లకుండా అడ్డుకున్న చేసింది. దీనితో చుంచుపల్లి పోలీసులు రంగంలో కి దిగి మహిళను అదుపులోకి తీసుకొని బస్సు పంపించారు.

# నిష్పక్షపాతంగా, పారదర్శకంగా...

## – రెండవ సాధారణ ఎన్నికల సన్నాహక సమావేశం

**అక్టోబర్ 9న నామినేషన్లు...**
**అక్టోబర్ 23, 27 తేదీల్లో జెడ్పిటిసి, ఎంపీటిసి ఎన్నికల పోలింగ్**
**అక్టోబర్ 31, నవంబర్ 4, 8 తేదీల్లో పంచాయతీల పోలింగ్...**
**సమీక్ష సమావేశం లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**
**పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు : ఎస్పీ రోహిత్ రాజు...**





**కొత్తగూడెం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో జరగనున్న జెడ్పిటిసి, ఎంపీటిసి మరియు గ్రామ పంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలకు సంబంధించి మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమోళి, జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. నోడల్ అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు ఎన్నికల నిర్వహణలో పాటించాల్సిన నిబంధనలు, అమలు చేయాల్సిన చర్యల గురించి ప్రత్యేక సూచనలు అందించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి జితేష్ పాటిల్ మాట్లాడుతూ..జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు జెడ్పిటిసి, ఎంపీటిసి రెండు విడతలుగా మరియు గ్రామపంచాయతీ మూడు విడతలుగా నిర్వహించనున్నట్లు వివరించారు. అక్టోబర్ 9న నోటిఫికేషన్ విడుదలై అదే రోజు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమై అక్టోబర్ 17న ముగుస్తుందని చెప్పారు. అక్టోబర్ 23, 27 తేదీల్లో జెడ్పిటిసి, ఎంపీటిసి ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఫలితాలు నవంబర్ 11న ప్రకటించబడతాయి. గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ అక్టోబర్ 31, నవంబర్ 4, 8 తేదీల్లో మూడు విడతలుగా జరుగుతుందని, పోలింగ్ ముగిసిన రోజే సాయంత్రం ఫలితాలు ప్రకటించబడతాయని కలెక్టర్ వెల్లడించారు. జిల్లా మొత్తం 22 మండలాల్లో రెండు విడతలుగా జెడ్పిటిసి మరియు ఎంపీటిసి ఎన్నికలు జరగనున్నాయి అని తెలిపారు. మొత్తం 22 జెడ్పిటిసి స్థానాలు, 233 ఎంపీటిసి స్థానాలు ఉండగా, మొదటి విడతలో భద్రాచలం డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో 11 జెడ్పిటిసి, 113 ఎంపీటిసి స్థానాలకు గాను 602 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, రెండవ విడతలో కొత్తగూడెం డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో 11 జెడ్పిటిసి, 120 ఎంపీటిసి స్థానాలకు గాను 669 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి అన్నారు. ప్రతి విడతలో 20 శాతం అదనపు రిజర్వ్ పోలింగ్ కేంద్రాలు కూడా సిద్ధంగా ఉంచుతున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లా మొత్తం 471 గ్రామ పంచాయతీలు, 4,168 వార్డులు, 4,242 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. మొదటి విడతలో 8 మండలాల్లో 159 గ్రామ పంచాయతీలు, రెండవ విడతలో 7 మండలాల్లో 156 గ్రామ పంచాయతీలు, మూడవ విడతలో 7 మండలాల్లో 156 గ్రామ పంచాయతీలలో నిర్వహించబడనున్నాయి అని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో ఎన్నికల వ్యయాల నమోదు, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై తక్షణ చర్యలు, ఫ్లయింగ్ స్క్వాడ్ కార్యకలాపాలపై చర్చ జరిగింది. ఎన్నికల సమయంలో అధికారులు, సిబ్బంది ఎటువంటి రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనరాదని, ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ ఫొటోలు, క్యాలెండర్లు, వాల్ పోస్టర్లు, కటౌట్లు తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే రాజకీయ విగ్రహాలకు ముసుగులు కప్పాలని సూచించారు. ఎన్నికల సమయంలో అక్రమ నగదు, మద్యం పంపిణీని గుర్తించి అరికట్టడానికి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ప్రత్యేక చర్యలు చేపడతాయని తెలిపారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్‌తోనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అధికారులు ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నియమ నిబంధనలు, చట్టాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, పబ్లిక్ పార్కులు వంటి ప్రదేశాల్లో ఉన్న హోర్డింగులు, బ్యానర్లు, పోస్టర్లు, స్టిక్కర్లు తొలగించాలని ఆదేశించారు. ప్రజలను ప్రభావితం చేసేలా గోడలపై రాసిన నినాదాలను చెరిపివేయాలని అధికారులన కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ... ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఎన్నికల సమయం లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ పకడ్బందీగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద చట్టం, శాంతి భద్రతలు కాపాడటానికి మూడు అంచల భద్రత ఏర్పాటు కు ప్రత్యేక బలగాలు నియమించబడ్డాయని, అక్రమంగా నగదు, మద్యం పంపిణీ అడ్డుకట్ట వేసేందుకు గాను అంతర్రాష్ట్ర సరిహద్దులు వద్ద చెక్ పోస్టులు ఏర్పాటుచేసి అక్రమ రవాణా వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు స్వేచ్ఛగా, ఎటువంటి ఒత్తిడి లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలీసులు పూర్తిస్థాయి సహకారం అందిస్తారని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఏ ఈ ఆర్ ఓ లు, నోడల్ అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు మరియు ఎం పి ఓ లు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని

**అమ్మవారి మండపంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** అమ్మ దయ తో ఈ నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నానని కొత్తగూడెం నియోజక వర్గ ఎం ఎల్ ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని గాజుల రాజం బస్తిలో ఖిదుర్గ మాత ఉత్సవ కమిటీ ఖి ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంను ఎం ఎల్ ఏ ప్రారంభించారు. తొలుత ఆయనకు కనకదుర్గ అమ్మవారి దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. నవరాత్రి ఉత్సవాల సంద ర్భంగా మండప నిర్వాహకులు మంగళవారం ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారం భించారు. తొలుత మాజీ కౌన్సిలర్లు, ఎండి. యూసుఫ్, మహమ్మద్ సాహెరా బేగంల సమక్షంలో ఎమ్మెల్యే కూనంనేని కనకదుర్గ అమ్మవారి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమ్మ దయతో ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నా రన్నారు. దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. సాంప్ర దాయాలతో పూజ నిర్వహించుకోవడం తో పాటు భక్తులకు అన్నసంతర్పణ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా , సిపిఐ సీనియర్ నాయకులు గడ్డం. రాజయ్య, గడ్డం ప్రభాకర్ , గడ్డం సతీష్,అమ్మవారి మండప కమిటీ సభ్యులు ఆరె. తేజ, భాను, నరేష్, మసూద్, లలిత్, హరీష్, నాగార్జున, రమేష్ తదితరులు పాలొగొన్నారు.

## పదవీ విరమణ సన్మానం...

**రుద్రంపూర్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** సింగరేణి కొత్తగూడెం ఏరియాలో సెక్యూరిటీ విభాగంలో నిబద్ధతతో పని చేసిన సెక్యూరిటీ గార్డు సామర్ల. గోపి 36 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు పనిచేశారని కొత్తగూడెం ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ అభిలాష అన్నారు. మంగళవారం ఆయన పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ అధికారులు మాట్లాడుతూ...“సెక్యూరిటీ సిబ్బందిగా మీరు చూపిన క్రమశిక్షణ, సమయపాలన, విధేయత అనన్యసమానమైనవి. సంస్థ రక్షణలో మీ పాత్ర మరువలేనిది” అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ ఆఫీసర్ తో పాటు ఎస్టేట్ అధికారి మధుమతి, సెక్యూరిటీ విభాగం మోహన్ రెడ్డి, జమేదార్లు వై శ్రీనివాస్ జయరాజు సెక్యూరిటీ గార్డ్స్ హనోకు రాజ్, త్రిపాటి, జనార్ధన్ సుధాకర్ సురేష్ , మాదిగ సంక్షేమ సంఘం నాయకులు కొయ్యడ వెంకన్న, కొత్తూరు మదనయ్య, సామర్ల సమ్మన్న, ఇండి గా పెల్లి శంకర్, మాటేటి అంజయ్య, కొత్తూరు రవికుమార్, కూరగాయల శ్రీనివాస్, ఇల్లందుల దుర్గ, బోంకూరి పోశం, రామారావు అన్నవరం కన్నా తదితరులు పాల్గొన్నారు.

# అమల్లోకి ఎన్నికల కోడ్

# మొదటి దశలో జెడ్పిటిసి, ఎంపీటీసీ.

**మూడవ దశలో గ్రామ పంచాయతీలకు ఎన్నిక**



**జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30 :** రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు షెడ్యూలు విడుదల చేసింది. ఈ ప్రకటనతోనే ఎన్నికల కోడ్ కూడా అమలులోకి వచ్చింది. యంత్రాంగం సైతం ఎన్నికల నిర్వహణ కోసం సర్వం సిద్ధంగా ఉంది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ గ్రామపంచాయతీలు, వార్డులకు కూడా రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేసి వివరాలను విడుదల చేశారు. ఇందులో భాగంగా జూలూరుపాడు మండల యంత్రాంగం ఎన్నికల కోడ్ అమలుకు చర్యలు తీసుకుంటోంది. ఎన్నికల కోడ్ నియమావళి ప్రకారం మండల కేంద్రంతో పాటు గ్రామాల్లోని కూడళ్లలో ఉన్న నాయకుల విగ్రహాలకు ముసుగులు వేస్తున్నారు. అంతేకాక పలు రాజకీయ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలు, బ్యానర్ లను కూడా తొలగిస్తున్నారు. ఈ ప్రక్రియను యంత్రాంగం మంగళవారం వేగవంతం చేసింది. అంతేకాక జడ్పిటిసి, ఎంపీటీసీ గ్రామపంచాయతీలకు ఎన్నికల తేదీల ప్రకటన రావడంతో రాజకీయ పార్టీలు సమాయత్తమవుతున్నాయి. ధీటైన అభ్యర్థుల ఎంపిక కోసం సమాలోచన మొదలు పెట్టాయి. ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మండలంలో మొదటి దశలోనే ఒక జడ్పీటీసీ స్థానంతో పాటు, 10 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. తొలి విడత ఎన్నికల్లో భాగంగా అక్టోబర్ 9 నుంచి అక్టోబర్ 11 వరకు నామినేషన్ల స్వీకరణ, అక్టోబర్ 12న నామినేషన్ల పరిశీలన, అక్టోబర్ 15న నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తి కావడంతో పాటు అక్టోబర్ 23న ఎన్నికల అనంతరం నవంబర్ 11న ఓట్ల లెక్కింపు కార్యక్రమం జరగనుంది. మూడవ దశలో జూలూరుపాడు మండలంలోని గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. అక్టోబర్ 25 నుంచి అక్టోబర్ 27 వరకు నామినేషన్ల స్వీకరణ, అక్టోబర్ 28న నామినేషన్ల పరిశీలన, అక్టోబర్ 31న నామినేషన్ల ఉపసంహరణ అనంతరం నవంబర్ 8న ఎన్నిక నిర్వహించడంతోపాటు అదేరోజు ఫలితాలను కూడా వెల్లడించనున్నారు. మండలంలోని మొత్తం 24 గ్రామపంచాయతీలు,198 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నారు. దీంతోపాటు జూలూరుపాడు జడ్పిటిసి స్థానం బీసీ జనరల్ కేటగిరీకి రిజర్వుకాగా, ఎంపీపీ స్థానం ఎస్టి జనరల్ క్యాటగిరీకి రిజర్వ్ అయింది. రిజర్వేషన్ల ప్రాతిపదికన రాజకీయ పార్టీలు బలా బలాలను బేరీజు వేసుకుంటూ ఎన్నికల కోసం సర్వం సిద్ధమవుతున్నాయి.



# బిఎస్ఎన్ఎల్ కంపెనీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:*

బిఎస్ఎన్ఎల్ పబ్లిక్ సెక్టార్ కంపెనీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బిఎస్ఎన్ఎల్ కంపెనీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు జరుపుకుంటుంది. ఈ సందర్భంగా బిఎస్ఎన్ఎల్ ఈ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమ్మడి ఖమ్మం జిల్లా నేత ఎం. తిరుమల చార్యులు కరపత్రాలు విడుదల చేసారు. అనంతరం మాట్లాడుతూ... భారత సంచా నిగ్మ లిమిటెడ్ బిఎస్ఎన్ఎల్ పబ్లిక్ సెక్టార్ కంపెనీ దేశానికి ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తూ అక్టోబర్ 1 నుండి 2025 నాటికి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది. గడిచిన కాలం కాలాంతం దాన్ని ఉనికి కోసం పోరాటాలు నిర్వహించిన కాలం అని గుర్తించాలని, 01.10.2000 నాడు బిఎస్ఎన్ఎల్ కంపెనీగా ఏర్పాటు చేసిన సందర్భంగా జరిగిన ప్రారంభ కార్యక్రమంలో ఆనాటి కమ్యూనికేషన్ శాఖ మంత్రి రామ్ విలాస్ పాస్వన్ బిఎస్ఎన్ఎల్ ను ప్రారంభిస్తూ మాట్లాడుతూ... ప్రపంచంలోనే ఆరవ అతిపెద్ద టెలికం కంపెనీ అయిన బిఎస్ఎన్ఎల్ ను నంబర్ వన్ నెంబర్ స్థానానికి తీసుకొస్తామని ప్రకటించారు. దానికి అనుగుణంగానే ఆనాడు ఉన్న 2.5 లక్షల మంది ఉద్యోగుల పట్టుదల మరియు కృషితో 2005 2006 సంవత్సరంలో బిఎస్ఎన్ఎల్ నెంబర్ వన్ స్థానానికి వచ్చింది అప్పుడు బిఎస్ఎన్ఎల్ దగ్గర రూపాలు 50వేల కోట్ల రిజర్వ్ ఫండ్ బ్యాంకు బ్యాలెన్స్ ఉంది. ప్రతి సంవత్సరం వేలాది కోట్లాది రూపాయల లాభాల గడిచి గడిచిన సమస్త. కానీ కేంద్రంలో నున్న ప్రభుత్వాలు చేసిన తీవ్రమైన కుట్రాలు ఫలితంగా బిఎస్ఎన్ఎల్ ను నిర్వీర్యం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. బిఎస్ఎన్ఎల్ కంపెనీ ప్రవేటికరించాలనే లక్ష్యంతో ప్రభుత్వాలు పనిచేశాయి. ప్రైవేటీకరణ ప్రపంచీకరణ సరళీకరణ విధానాన్ని అనుగుణంగా పెద్ద ఎత్తున లాభాలను అర్జించే టెలికం సేవలను ప్రైవేటుకరించాలని తద్వారా కార్పొరేట్లకు భారీ లాభాలను పొందాలని ప్రణాళికతో ప్రభుత్వాలు ముందుకు పోతున్నాయి. ప్రభుత్వ శాఖలను డి ఓ టి నేరుగా ప్రవేటికరించడం సాధ్యం కాకపోవడంతో పబ్లిక్ సెక్టార్ యూనిట్ ప్రైవేటీకరణ మార్గం ప్రణాళిక చేయబడింది. ఆ విధంగా కుట్రాలు చేసింది. ప్రభుత్వ ప్రణాళిక ప్రకారం 510 సంవత్సరాల లో బిఎస్ఎన్ఎల్ ను ప్రవేటికరించాలని భావించింది. అందుకైనా 4జి మరియు ఇతర ఉన్నత సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టకపోవడం జరిగింది. 50 కోట్ల రూపాయలకు పైగా బ్యాంకు బ్యాలెన్స్ను బిఎస్ఎన్ఎల్ మేనేజ్మెంట్ మరియు ఉద్యోగుల కు తెలియజేయకుండా ఏ కారణం చెప్పకుండానే ఆ రిజర్వు పండు ను బిఎస్ఎన్ఎల్ ఖాతా నుండి బలవంతంగా లాక్కోవడం లాంటి చర్యలు ద్వారా బిఎస్ఎన్ఎల్ ఆర్థికంగా బలహీన బలహీన పరచడం సేవలను మరుగుపరచడానికి అన్ని అడ్డంకులను సృష్టించడం ప్రైవేటు కంపెనీలకు అన్ని ప్రయోజనాలను మంజూరు చేస్తూ బిఎస్ఎన్ఎల్ కు ఏదో ఒక షాక్ పై వాటిని తిరస్కరించడం లాంటి కుట్రాలను బాగా ప్రణాళిక బద్ధంగా జరిగింది బిఎస్ఎన్ఎల్ ప్రతిపాదించిన అన్ని సానుకూల ప్రణాళికలను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది. పెద్ద పెద్ద పబ్లిక్ సెక్టార్ల యూనిట్ల కుట్రాలను అమలు చేసి ఎడ్మిషియన్ విజయవంతం చేసిన విధంగానే బిఎస్ఎన్ఎల్ లో కూడా అలానే చేయాలనుకునేది కానీ ఇక్కడ సాధ్యం కాలేదు బిఎస్ఎన్ఎల్ లో నున్న ఉద్యోగ సంఘాలు అసోసియేషన్స్ నిర్వహించిన నిరంతర పోరాటాల వలన ప్రజలకు మరియు వినియోగదారులకు మరుగైన సేవలు కోసం అధికారులు మరియు ఉద్యోగులు ఐక్యంగా కృషి పోరాటాలు చేయడం చివరికి ఐ టి ఎస్ సంఘాలు కూడా ఐక్య పోరాటాలు చేయడం మొదలైన ఆజ్ఞ పోరాటాలు నిర్వహించడం వలన సాధ్యం కాలేదు ఇతర సంస్థలలో ఇలాంటి పోరాటాలు జరగలేదు. అనేక సమ్మెలు మరియు ఇతర రకాల నిరంతర ఆందోళనల ప్రభుత్వాన్ని పాలకులు కుట్రాలను ఓడించి గలిగాం... ప్రైవేటీకరణ కాకుండా నిలువ నిరించాం. బిఎస్ఎన్ ఎంప్లాయ్ యూనియన్ బిఎస్ఎన్ఎల్ ఈ యు గుర్తింపు సంఘంగా ఎన్నికైన తర్వాత బిఎస్ఎన్ఎల్ లో నున్న యూనియన్స్ మరియు అసోసియేషన్ అన్నింటిని ఒక వేదిక మీదకు తీసుకువచ్చి బిఎస్ఎన్ఎల్ కు వ్యతిరేకమైన ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా బలమైన ఐక్య పోరాటాలు నిర్వహించింది. ఆ పోరాటాల ఫలితంగానే బిఎస్ఎన్ఎల్ సమస్త ఇప్పటివరకు ఉనికిలో ఉన్నది. కానీ ప్రభుత్వ యంత్రాంగానికి దాన్ని సొంత లక్ష్యాలు మరియు ప్రయోజనాలు ఉన్నాయి కోవిడ్ కాలంలో జీతాలు ఆలస్యంగా చెల్లించడం కంపెనీ ఉద్దేశపూర్వకంగా ప్రణాళిక బద్దంగా నిర్వార్యం చేయడం ఫోర్ జి ఫైవ్ జి సర్వీసులు ఇవ్వకుండా ఆలస్యం చేయడం మరియు మొదటిసారిగా టిఆర్ఎస్ పేరుమీద దాదాపు 80 వేల మంది ఉద్యోగులు చాకచక్యంగా ఇంటికి పంపడం లాంటి చర్యలు ప్రభుత్వం చేసింది ఈ దాడులకు వ్యతిరేకంగా ఉద్యోగులు పోరాడారు. ఈ దాడులన్నీ ఉన్నప్పటికీ బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల దేశం కోసం నిలబడ్డారు వారి నిబద్ధత చాలా బలంగా ఉంది 4జి సర్వీస్ల కోసం నిరంతరం ఆందోళనలు నిర్వహించింది వీటి ఫలితంగానే 4జి సర్వీసులు ప్రారంభమైనాయి అయినప్పటికీ మరుగైన సామర్థం కోసం కొంత సమయం పట్టవచ్చు వేతన సవరణ చర్చలు చివరి దశలో ఉన్నాయి. చాలా తక్కువగా ఉన్నప్పటికీ ఇప్పుడు ఇప్పుడే బిఎస్ఎన్ఎల్ లో లాభాలను అర్థించడం ప్రారంభించింది ఇవి సాగతించదగిన సాంకేతరాలు కానీ నిరంతరం పర్యవేక్షణ మరియు అప్రమత్తం చాలా అవసరం ఈ సమయంలో బిఎస్ఎన్ఎల్ మరియు ఉద్యోగుల సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం నుండి పెద్ద వాగ్దానాలు ఉన్నప్పటికీ ఉద్యోగులు మరియు బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ బిఎస్ఎన్ఎల్ తదుపరి దాడులను ఎదుర్కోవడానికి వాటిని ఓడించడానికి మరియు బిఎస్ఎన్ఎల్ దేశానికి తన సేవలను కొనసాగించడానికి మరియు ఉద్యోగులకు న్యాయం జరిగేలా చూసుకోవడానికి అప్రమత్తంగా ఉండాలి. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎం తిరుమల చార్యులు రాష్ట్ర ఉపాధ్యక్షులు బిఎస్ఎన్ఎల్ ఈ యు, ఎస్ నిరంజన్, రాష్ట్ర నాయకులు బిఎస్ఎన్ఎల్ ఈ యు, కొత్తగూడెం జిల్లా నాయకులు ఎం ఆర్ డి వి శివరాంజి, పి. జాయేతరావు ఏ.రామ్ కుమార్, కే రాజయ్య, ఎంఏ మజీద్ తదితరులు పాల్గొన్నారు.



# అన్నదాత సుఖీభవా...

**కనకేష్ పటేల్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రైతులకు భోజన వసతి**

*పాల్వంచ రురల్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:*

యూరియా బస్తాల కోసం పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ కార్యాలయం వేచి ఉంటున్న రైతు సోదర, సోదరీమణులకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ ఈరోజు కూడా మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేశారు. ఆకలితో ఉన్నటువంటి రైతులు భోజనాలు చేసి భోజనాలు ఏర్పాటు చేసినటువంటి కాంపెల్లి కనకేష్ పటేల్ తాము పడుతున్న ఇబ్బందులను చూసి తమకు భోజనాలు ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేసి అయన చల్లగా ఉండాలని, భవిష్యత్తులో పేద ప్రజలకు మరిన్ని సహాయ, సహకారాలు అందించాలని, పేద ప్రజలకు ఏ ఆపద వచ్చిన వారి పక్షాన నిలబడాలని అన్నారు. ఈ సందర్భంగా కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ... పాల్వంచ మండలంలోని దూర ప్రాంతాల రైతులు యూరియా కోసం ఉదయాన్నే వచ్చి క్యూ లైన్ లో సాయంత్రం వరకు వేచి ఉంటున్నారని అందుకే వారికి మధ్యాహ్నం భోజన సదుపాయం ఏర్పాటు చేస్తున్నానని, మనకి అన్నం పెట్టే రైతుల కడుపు నింపడం చాలా సంతృప్తిగా ఉన్నదని, రైతులు కష్టపడి పంటలు పండిస్తేనే సమాజం లోని ప్రతి ఒక్కరికి అన్నం దొరుకుతుందని, అలాంటి రైతులే పస్తులు ఉండాల్సి వస్తే కళ్ళ ముందు చూస్తూ వారికి ఎలా సహాయం చేయకుండా ఉంటామని, భవిష్యత్తులో రైతులకి ఎప్పుడు ఎలాంటి సమస్యలు వచ్చినా వారికి అండగా ఉంటానని, అలాగే సమాజంలోని పేద ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని వారికి ఉన్నటువంటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, సమాజంలోని సహృదయం గల దాతలు రైతులకు ఏదో ఒక విధంగా సహాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. పాల్వంచ పట్టణ, మండలంలోని రైతులకు సరిపడా యూరియాని తక్షణమే అందించాలని యూరియా అందక పొలాలు ఎండిపోతున్నాయని రైతులకు ఒక్క బస్తా, రెండు బస్తాలు యూరియా ఇవ్వడం వల్ల ప్రయోజనం లేదని రైతులకు సరిపడా యూరియా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని, ఈ సీజన్ లో రైతులు యూరియా కోసం అరిగోశ పడుతున్నారని, వచ్చే సీజన్ కు సరిపడా యూరియాను ముందుగానే సమకూర్చుకునేలా చర్యలు తీసుకోవాలని వచ్చే సీజన్ లో కూడా రైతులు ఇలాగే ఇబ్బంది పడితే ఈ ప్రభుత్వం మీద తిరుగుబాటు చేస్తారని అది గుర్తుంచుకొని భవిష్యత్తులో యూరియా కొరత రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రికి, రాష్ట్ర ముఖ్యమంత్రి కి, అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మారుమూళ్ల కిరణ్, పూజాల ప్రసాద్, కొట్టే రాఘవేంద్ర (రవి), ఆలకుంట శోభన్, మద్దిరాల అశోక్, వల్లపిన్ని వెంకటేశ్వర్లు, పోసారపు అరుణ్, కాంపెల్లి నవీన్, ఆలీ, కూరెల్లి మురళి మోహన్, కల్తీ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.






**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

# తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ వేడుకలు..

**కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కల్పనా చౌదరి**

*లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:*

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ఆడపడుచులు ఆటలాడుతూ అత్యంత వైభవంగా నిర్వహించే బతుకమ్మ పండుగ లక్షి మ్మదేవిపల్లి మండలం రేగళ్ల గ్రామంలో సద్దుల



బతుకమ్మతో ఘనంగా జరిగింది. ముఖ్య అతిధులుగా హాజరైన కొల్లి ఫౌండేషన్ కల్పనా చౌదరి ఈ వేడుకలల్లో పాల్గొని స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండగ కోసం పూలు కాదు పూల కోసమే పండగ పూలనే దేవతగా భావించి పూజించే ఏకైక పండుగ మన బతుకమ్మపండుగ అన్నారు. తీరొక్క రంగుల్లో పలు తీసుకొచ సాక్షాత్తు ఆ గౌరమ్మ తల్లినే మన ఇంటి ఆడపడుచుగా భావించి ఆ తల్లిని పూజించే ఈ బతుకమ్మ పండుగ గొప్ప పండుగ ఊరు ఊరు వాడ గడప గడప లో ఆడపడుచులు అందరూ కలిసి కదం కదం కలుపుతూ అందమైన గాజుల సప్పుడు గొంతెత్తి పాడుతూ అమ్మవారిని వేడుకుంటూ అందరూ చల్లగా ఉండేటట్లు కాపాడు తల్లి అంటూ కోట్లాది ఆడపడుచులు కోరుకునే పండుగ బతుకమ్మ అని దసరా శుభాకాంక్షలు తెలిపి, అన్నదాన ఏర్పాట్ల కోసం ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో దేవినవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు, శ్రీ సీతారామంజనేయస్వామి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

**రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

*పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:*

తెలుగు సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పూల పండుగ బతుకమ్మ పండుగ అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బతుకమ్మల చివరి రోజు సోమవారం రాత్రి సద్దుల బతుకమ్మ సందర్భంగా పాత పాల్వంచలోని చింతలచెరువు కట్ట ,నెహ్రూ నగర్ లోని రాతి చెరువు కట్ట మీద మహిళలు బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతికి అద్దం పట్టే పూల పండుగ బతుకమ్మ పండుగ అన్నారు.ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆటపాటలతో వేడుకలు జరుపుకోవాలని కొత్వాల అన్నారు. పాత పాల్వంచ లోని మైసమ్మ తల్లి దేవాలయంలో వందలాది మంది మహిళలు బతుకమ్మలు పేర్చి పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము,ఉండేటి శాంతి వర్ధన్,కాపర్తి వెంకటాచారి,షేక్ చాంద్ పాషా,డిష్ నాగేశ్వరరావు,కాపా శ్రీను,అలెక్స్,మైసమ్మ తల్లి దేవాలయం కమిటీ సభ్యులు మసనం శరత్,వంగా రమేష్, కోసూరి కిరణ్ కుమార్,రౌతు మల్లేష్,కరుకుల సతీష్,పాశం నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.



# దెబ్బతిన్న రోడ్ల పునర్నిర్మాణానికి నిధులు కేటాయించాలి

**- తక్షణమే తాత్కాలికంగా రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలి**

**- ఇసుక లారీలను నిలుపుదల చేయాలి**

**- భద్రాచలం సబ్ కలెక్టర్‌కు సిపిఎం పాదయాత్ర బృందం వినతి...**



భద్రాచలం టౌన్ ప్రభాతవార్త:

భద్రాచలం నుండి వెంకటాపురం వరకు దెబ్బతిన్న ప్రధాన రహదారి పునర్నిర్మాణానికి నిధులు కేటాయించాలని సిపిఎం పార్టీ భద్రాచలం, చర్ల, దుమ్ముగూడెం మండల కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్ర బృందం నాయకులు భద్రాచలం సబ్ కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందించడం జరిగింది.. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. భద్రాచలం నుండి వాజేడు వరకు నేషనల్ హైవే ప్రధాన రహదారి పై అధిక లోడుతో ఇసుక లారీలు ప్రయాణం చేయడం వల్ల రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నదని అన్నారు. భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల వెంకటాపురం, వాజేడు మండలాల ప్రజలు ఈ ప్రధాన రహదారిపై ప్రయాణం కొనసాగిస్తున్నారని, విద్య, వైద్యం, వాణిజ్యం కొరకు ప్రజలు ప్రయాణించే ఈ ప్రధాన రహదారి గుంతలు ఏర్పడి తీవ్రంగా దెబ్బతినడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆర్టీసీ యాజమాన్యం ఈ రూటులో బస్సులు నడపలేక అనేక బస్సులను రద్దు చేసిందని అన్నారు. గుంటలు ఏర్పడ్డ రోడ్డుపై మోటార్ సైకిల్ వాహనాలు ఆటోలు ప్రమాదాలకు గురై వందలాదిమంది ప్రాణాలు కోల్పోయారని, పలు క్షత గాత్రులు అయ్యారని తెలిపారు . సిపిఎం పార్టీ ఈ సమస్య పరిష్కారం కోసం దఫ దఫాలుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ ప్రభుత్వం గానీ ఉన్నతాధికారులు గాని పట్టించుకోకపోవడం శోచనీయమని వాపోయారు. అందుకోసమే ప్రభుత్వంలో కదలిక తెచ్చేదానికోసం పాదయాత్ర చేపట్టామని అన్నారు. ఎన్నికల కోడ్ తో పూర్తిస్థాయిలో పాదయాత్ర జరగకపోయినా సమస్యలను సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు.తక్షణమే ఈ ప్రధాన రహదారి పునర్నిర్మాణానికి నిధులు కేటాయించాలని, వెంటనే రహదారి మరమ్మత్తులు చేయాలని ఇసుక లారీలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ జె రమేష్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య,ఎంబీ నర్సారెడ్డి, వేపాకుల శ్రీనివాస్, భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, సున్నం గంగా,ఘుఖ్య రమేష్, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు సభ్యులు డి సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జూలూరుపాడు పొలిమేర రోడ్డు రాకపోకలు బంద్

**- భారీ వర్షాల కారణంగా రోడ్డంతా బురదమయం**



జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30 :

మండల కేంద్రంలోని జూలూరుపాడు ప్రధాన పొలిమేర రోడ్డు. జూలూరుపాడు, వెంగన్నపాలెం గ్రామాలకు చెందిన ప్రజల రాకపోకలకు అతి ముఖ్యమైన విశాలమైన వెడల్పాటి రహదారి. ఈ రోడ్డు కొంత సిమెంటు రోడ్డు నిర్మాణం జరిగినా, ఇంకా కొంత దూరం డొంక రోడ్డు గానే మిగిలింది. వర్షాకాలం వచ్చిందంటే చాలు ప్రతి ఏటా ఈ రోడ్డుపై రాకపోకలు పూర్తిగా నిలిచిపోతాయి. ఈ ఏడాది ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రోడ్డు అంతా పూర్తిగా బురద మయమైంది. రోడ్డుకు ఇరువైపులా ముళ్ళ చెట్లు ఏపుగా ఎదిగాయి. అసలు ఆ రోడ్డుపై పశువులు కూడా నడవలేని పరిస్థితి ఏర్పడింది. వ్యవసాయ సీజన్ కావడంతో రైతులు, రైతు కూలీలు పంట పొలాల్లో పనులకు కూడా వెళ్లడానికి అవకాశం లేకుండా పోయింది. పంటలకు ఎరువులను వాడాల్సి వస్తుండడంతో, మోకాళ్ళ లోతు బురదలో నడవలేక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. రెండు నెలలుగా పొలిమేర రోడ్డుపై పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. జిల్లా కలెక్టర్ స్పందించి పొలిమేర రోడ్డును ఆర్ అండ్ బి రాష్ట్రీయ రోడ్డు వరకు సిమెంటు రోడ్డుగా అభివృద్ధి చేసి ప్రజల రాకపోకల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజానీకం కోరుకుంటోంది.

# రైతులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందిస్తున్నాం...

- సమస్యల పరిష్కార మార్గమే "విద్యుత్ అధికారుల పొలం బాట"

- జిల్లా సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ గొట్టిముక్కుల మహేందర్

కొత్తగూడెం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:

రైతులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందిస్తున్నామని అందులో భాగంగా రైతులకు మరింత ఉత్తమ సేవలు అందించడానికి రైతుల సమస్యలను విని వారి సమస్యలను నేరుగా పరిష్కరించడానికి రైతుల దగ్గరకు వెళ్లి వారి సమస్యల పరిష్కార మార్గమే "విద్యుత్ అధికారుల పొలం బాట". కార్యక్రమమని ఈ కార్యక్రమంలో ప్రమాద భరితంగా ఉన్న లూజ్ లైన్లు, వంగిన స్తంబాలు, మధ్య స్తంబాలు పునరుద్ధరిస్తున్నామని నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్, భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ గొట్టిముక్కుల మహేందర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు లూజ్ లైన్లు 1362 పునరుద్ధరించామని, పోల్ లు 1275 సరి చేశామని, మధ్య స్తంబాలు 1392 వేయడం జరిగిందని పేర్కొన్నారు. 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా 1912 టోల్ ఫ్రీ నెంబర్ తీసుకువచ్చామని, ఎటువంటి విద్యుత్ సమస్యల కైనా 1912 లో సంప్రదించి మీ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. రైతులకు సులభంగా అర్ధమయ్యే రీతిలో ఉండేందుకు ఎస్టిమేట్ కు సంబంధించిన మెటీరియల్స్ తాలూకు వివరాలు, స్కెచ్(నక్ష) అన్ని తెలుగులో అందిస్తున్నాము. ఈ వివరాలు, రైతులకు వచ్చే ఎస్ఎంఎస్ లో లింకు క్లిక్ చేయడం ద్వారా తెలుసుకోవచ్చు. ఇలా ఇవ్వడం వలన రైతులకు అందించే మెటీరియల్ లిస్ట్ పై వారికి పూర్తి స్పష్టత కలిగి ఉంటుందని అన్నారు. రైతులకు ట్రాన్స్‌ఫార్మర్ల ఓవర్ లోడ్ సమస్యను తీర్చడానికి ఎక్కడైతే ఓవర్ లోడ్ అవుతున్న ట్రాన్స్‌ఫార్మర్ల ను ముందే గుర్తించి వాటి సామర్థ్యాన్ని పెంచి, ఓవర్ లోడ్ సమస్యను తీర్చుతున్నామన్నారు. యుద్ధప్రాతిపదికన వ్యవసాయ సర్వీస్ కనెక్షన్లను మంజూరు చేస్తున్నామని, వ్యవసాయ సర్వీసుల మంజూరు ప్రక్రియ మొత్తం ఆన్ లైన్ ద్వారా చేపట్టడం జరిగిందని, డిపార్ట్మెంట్ పరంగా దరఖాస్తు ఎక్కడ పెండింగ్ ఉన్నది తెలుసుకునే వెసులు బాటు ఎవరి దగ్గర పెండింగ్ ఉన్నది దానికి గల కారణాలను అధికారులు సవివరంగా అగ్రికల్చర్ పోర్టల్ (ఆన్ లైన్)లో చూసుకునే వెసులు బాటు కల్పించామన్నారు. తద్వారా మంజూరులో ఆలస్యం లేకుండా వేగంగా పారదర్శకంగా మంజూరు చేస్తున్నామన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు కెపాసిటర్లు పెట్టుకోవడం వలన మోటార్ల జీవిత కాలం పెరుగుతుందని, లోవోల్టేజి సమస్య ఉండదని అన్నారు. కెపాసిటర్లు అమర్చడం వలన రియాక్టివ్ పవర్ కాంపన్సేషన్ ద్వారా పవర్ ఫ్యాక్టర్ మెరుగుపడి ట్రాన్స్ఫార్మర్లపై లోడ్ భారం తగ్గి మోటార్లు కాలిపోకుండా మన్నిక పెరుగుతుందని తెలిపారు. మోటార్లకు పెట్టుకున్న ఆటో స్టాటర్లను తొలగించండి. కెపాసిటర్లు పెట్టుకోండి. మోటార్ల జీవిత కాలాన్ని పెంచుకోండి అని తెలియజేస్తున్నామన్నారు. ఎక్కడైతే ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోతాయో వాటిని సంస్థ వాహనాల ద్వారా తీసుకొని వెళ్ళి మరల రిపేర్ చేసి ట్రాన్స్‌ఫార్మర్లను తీసుకువెళ్లి పెట్టడం పూర్తిగా ఎన్పీడీసీఎల్ బాధ్యత తీసుకుందని, తమ సొంత వాహనాల ద్వారా తరలింపు ప్రక్రియ చేపడుతున్నామని వివరించారు. ఆహర్నిశలు రైతులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తున్నామని, ఎక్కడ ఇబ్బందులు లేకుండా నిబద్ధతతో పనిచేస్తున్నామని ఈ సందర్భంగా వివరించారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ



రుద్రంపూర్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ లో నాలేరియా నాలి ఏరియాలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి, ఈ వేడుకలో మహిళలు పిల్లలు పాల్గొని వివిధ రంగుల పుష్పాలను సేకరించి తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా బతుకమ్మను ఆకర్షణీయంగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి డీజే బాక్సులు పెట్టి తెలంగాణ పాటలతో సంబరాలు చేసుకున్నారు మరియు మహిళలంతా కలిసి ఆడి పాడి కోలాహలంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.




# యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం సకాలంలో పూర్తి చేయాలి...

**- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి..**

**- బోనకల్ మండలం లక్ష్మీపురంలో చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణ పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్**

బోనకల్, ప్రభాతవార్త :



అంతర్జాతీయ ప్రమాణాలతో జిల్లాలో చేపట్టిన సమీకృత గురుకులాల నిర్మాణ పనులు సకాలంలో పూర్తి అయ్యే లాగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు.అదనపు కలెక్టర్, మంగళవారం బోనకల్ మండలం లక్ష్మీపురంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా సమీకృత గురుకుల భవన నిర్మాణ పనులను తనిఖీ చేసారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నిర్మాణ స్థలంలో జరుగుతున్న పనులను మ్యాప్ ప్రకారం పరిశీలించారు. అద్భుతమైన మేధస్సుతో కూడిన మానవ వనరులను అందించడమే యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ స్కూల్స్ లక్ష్యమని, ప్రపంచ స్థాయి విద్యా బోధన అందించడమే లక్ష్యంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా నాణ్యత ప్రమాణాల మేరకు నిర్మాణ పనులు ఉండాలని అన్నారు. ప్రపంచంతో పోటీ పడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దేదుకు ఈ స్కూల్ లో అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని ఏర్పాట్లు ఉండే విధంగా నిర్మిస్తున్నట్లు, విద్యార్థులకు చదువుతో పాటు ఇండోర్, ఔట్ డోర్ క్రీడలు ఆడుకునేందుకు సౌకర్యవంతంగా ఉండేలా సమీకృత గురుకులాలు డిజైన్ చేసినట్లు, ఈ గురుకులంలోనే టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కోసం క్వార్టర్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అకాడమిక్ బ్లాక్ మార్చి లోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. అన్ని బ్లాకులకు సంబంధించి డ్రాయింగ్ లు సమర్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యా శాఖ ఇఇ బుగ్గయ్య, బోనకల్ మండల తహసీల్దార్ రమాదేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## భద్రాచలం - చర్ల రాకపోకలు బంద్

**-తూరుబాక డైవర్షన్ రోడ్డుపైకి చేరిన గోదావరి వరద నీరు**

**-పలు ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు ప్రజలు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



గోదావరి ఎగువన కురిసన భారీ వర్షాలకు గోదావరి నీటిమట్టం పెరగడంతో దుమ్ముగూడెం మండలంలోని తూరుబాక గ్రామ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న కల్వర్టు వద్ద డైవర్షన్ రోడ్డుపైకి గోదావరి వరద నీరు భారీగా చేరడంతో భద్రాచలం - చర్ల ప్రధాన రహదారిపైకి వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు, ప్రజలు, వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గోదావరి ఎగువన ఉన్న శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోని నీటిని అధికారులు దిగువకు విడుదల చేయడంతో



గోదావరి నీటిమట్టం పెరిగింది. పర్ణశాల, దుమ్ముగూడెం, వద్ద గోదావరి ఉధృతి పెరుగుతుంది. దీంతో దుమ్ముగూడెం మండలంలోని సున్నంబట్టి గ్రామం చుట్టూ గోదావరి వరద నీరు చేరడంతో ఆ గ్రామానికి, మండల కేంద్రానికి సంబంధాలు తెగిపోయాయి. ఇటీవల తూరుబాక గ్రామసమీపంలో ప్రధాన రహదారిపైకి కల్వర్ట నిర్మాణాన్ని అధికారులు చేపట్టారు. వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగకుండా అధికారులు డైవర్షన్ రోడ్డును నిర్మించారు. అట్టి డైవర్షన్ రోడ్డుపైకి గోదావరి వరద నీరు చేరడంతో ముందు జాగ్రత్త చర్యగా పోలీసు అధికారులు రాకపోకలను నిలిపుదల చేశారు. దీంతో భద్రాచలం - చర్ల వైపు వెళ్ళే వాహనాలు ప్రయాణికులు ఎటపాక నుంచి చెరుపల్లి, మారాయిగూడెం మీదుగా ములకపాడు ప్రధాన రహదారి మీదుగా ప్రయాణించాల్సి వస్తుంది. చర్ల వైపు నుంచి వచ్చే ఇసుక లారీలను కూడా ములకపాడు వద్ద నిలుపుదల చేశారు. గత రెండు రోజులుగా ప్రధాన రహదానిపై రాకపోకలు నిలిచిపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

## భద్రాద్రి దేవస్థానం ఆవరణంలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

**-పాల్గొన్న కార్యనిర్వహణాధికారి దామోదర్‌రావు దంపతులు**

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన యంత్రాంగంలోని మహిళల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో మహిళలు నిలువెత్తు బతుకమ్మలను పేర్చారు. బతుకమ్మలను దేవస్థానం ఆవరణంలో వైకుంఠ ద్వారం వద్దకు తీసుకుని వచ్చి చప్పట్లు కొడుతూ, పాటలు పాడుతూ వేడుకలను చేపట్టారు. ఈ కార్యక్రమానికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి కే.దామోదర్‌రావు దంపతులు హాజరై ఆడపాటల్లో పాల్గొన్నారు.అదేవిదంగా పట్టణంలోని



వివిధ కాలనీలలోని మహిళలు బతుకమ్మలను పేర్చి వైకుంఠ ద్వారం వద్దకు వచ్చి సంబురాలు నిర్వహించారు. బతుకమ్మ వేడుకల సందర్భంగా దేవస్థాన ప్రాంగణంతా పండుగ వాతావరణం నడుమ సందడి నెలకొంది. అనంతరం బతుకమ్మలను తలపై పెట్టుకుని వెళ్ళి గోదావరిలో వదిలారు. గోదావరి తల్లి పూల తోటను తలపిస్తూ మురిసిపోయింది.

## పరశురాం పరివార్ సారపాక పట్టణ కమిటీ నియామకం

**సారపాక, ప్రభాతవార్త:**

సారపాక ముత్యాలమ్మ తల్లి గుడి వద్ద పరశురాం పరివార్ హిందూ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సారపాక పట్టణ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పరశురాం పరివార్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్ మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా సంస్థ తరపున అనేక హిందూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేస్తున్నామని, మునుముందు కూడా మంచి మంచి కార్యక్రమాలు చేస్తూ ఉంటామని అన్నారు, ఈ కార్యక్రమం లో సారపాక పట్టణ మహిళా అధ్యక్షురాలు గా తూము దేవి ని, ప్రధాన కార్యదర్శి గా పెరమసాని వెనీలా, ఉపాధ్యక్షురాలిగా చెని ప్రియాంక ని నియమించారు .మీ భాద్యతలు మీరు నిర్వర్తించి సంస్థ హిందూ కార్యక్రమాల లో



చురుకుగా పాల్గొని ఆధ్యాత్మికంగా ముందుకు వెళ్ళాలి అని సూచించారు. ఈ కార్యక్రమం లో పరశురాం పరివార్ జిల్లా అధ్యక్షులు దేవులపల్లి సాయి కిరణ్ శర్మ,, ప్రధాన కార్యదర్శి కరకు ప్రసాద్, పవన్ కళ్యాణ్, జయ, ప్రమీల, భవానీ, ఇందు, లక్ష్మీ, నాగమణి, శ్యామల, వరలక్ష్మి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నిజరూపలక్ష్మిగా దర్శనమిచ్చిన శ్రీమహాలక్ష్మి అమ్మవారు

**భద్రాచలంకల్చరల్,ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు సమీపంలో గల బ్రాహ్మణవీధిలోని విశ్వక్సేన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీమహాలక్ష్మి అమ్మవారి మండపం వద్ద శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ తరుణంలో మంగళవారం



అమ్మవారు నిజరూపలక్ష్మీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మండపం వద్ద అనేక మంది మహిళా భక్తులు కుంకుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకస్వాములు, విశ్వక్సేన ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చెయ్యి విరిగిన నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సహాయం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెయ్యి విరిగి బాధపడుతున్న నిరుపేద విద్యార్థినికి చిరు ఆర్థిక సాయం అందించి అండగా నిలిచింది. వివరాల్లోకి వెళితే మూడు మండలం గౌరారం ఆశ్రమ పాఠశాలలో 7 వ తరగతి చదువుతున్న విద్యార్థిని దసరా సెలవులకు గాను ఇంటికి వెళ్ళి ఆడుకుంటున్న క్రమంలో చెట్టు మీద నుండి క్రింద పడగా చెయ్యి విరిగింది. విషయం తెలుసుకున్న ఫౌండేషన్ సభ్యులు వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 2000లను అందజేశారు. కార్యక్రమంలో బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్ (బిఎల్ఎఫ్) గౌరవ సభ్యులు శీలం సంతోష్,తాటి ప్రవీణ్,మడకం సంతోష్,



తుర్రం లోహిత్, శ్యామల రిషి, చరణ్, సోడె సందీప్, పాండురాజు, కణితి సమీర్, గౌరారం గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.




## వీరలక్ష్మి అలంకారంలో కరుణించిన శ్రీలక్ష్మితాయారమ్మ వారు

**-నేడు మహాలక్ష్మి అలంకారంలో**

**భక్తులకుదర్శనమివ్వనున్న అమ్మవారు**

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శ్రీదేవీశరన్నవరాత్రోత్సవ ప్రయుక్త విజయదశమి వేడుకలు నేత్రపర్వంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ అష్టలక్ష్మి అలంకా దర్శనమిస్తుండగా రాలలో మంగళవారం వీరలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చి భక్తులను దీవించారు. అర్చకస్వాములు ముందుగా ఉదయం అమ్మవారి సన్నిధిలో అభిషేకం, అమ్మవారిని వీరలక్ష్మి అలంకారం గావించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. మధ్యాహ్నం కుంకుమార్చన, విశేషదర్బారు సేవ, నివేదన, మంత్రపుష్పం, భక్తులకు ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అర్చకస్వాములు ఈ సందర్భంగా వీరలక్ష్మి అలంకార విశిష్టతను వివరించారు. అనంతరం అనేకమంది మహిళలు అమ్మవారి ముందు సామూహిక కుంకుమార్చన పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా నేడు శ్రీలక్ష్మితాయారమ్మవారు మహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

## క్రీడల్లో యువత రాణించాలి

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండలం అంజుబాక యూత్ ఆద్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహణ లో భాగంగా జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సెక్రటరీ కొమరం వెంకటనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత ఎప్పుడు క్రీడాల్లో ముందుండాలని, అలాగే చదువులో కూడా రాణించాలని ఉద్యోగ అవకాశాల్లో 2 శాతం ఉన్న దాన్ని క్రీడా రిజర్వేషన్ 4 శాతం పెంచడం జరుగుతుందని, కావున జాతీయా స్థాయిలో రానించే విధంగా యువత ముందుండాలని సూచించారు. క్రీడల వలన మానసిక ఉల్లాసం , శారీరక ఆరోగ్యం అనేది కలుగుతుందని తెలిపారు. అంజుబాక యువతను ఉద్దేశించి చాలా మంది యువకులు ఉన్నారని, మంచి టీం ఉందని,అందరూ కలిసికట్టుగా బాధ్యత తో ముందుకు వచ్చి ఇలా టోర్నీ నిర్వహించడం సంతోషకరం అని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల సీనియర్ క్రీడాకారుడు రత్నాకర్ , అంజుబాక క్రీడాకారుడు కుంజ తిరుపతి రావు , గ్రామస్తులు బొర్రా బాబురావు, కుడుముల రాంబాబు , అలాగే నాయకులు ఉబ్బ వేణు ,ఉబ్బ చంటి,కే.సురేష్ ,అలాగే ఈ టోర్నీ కి రిఫెరీ గా వ్యవహరిస్తున్న కుంజా వెంకటేష్, ఉయిక దశమిబాబు, రాజేష్ , ఆనంద్ లు గ్రామ యువత పాల్గొన్నారు.

# స్థానిక పోరుకు పగడ్బందీ ఏర్పాట్లు

**కలెక్టర్ అనుదీప్ 571 పంచాయతీలు**

**5214 వార్డుల్లో పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు**

**8.02 లక్షల ఓటర్లు, ఎస్టీఎస్సీబీసీ అన్‌రిజర్వ్ వారీగా స్థానాల కేటాయింపు**

**ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి బృందాల ఏర్పాట్లు**

**ఎం.సి.సి. అమలు కఠిన చర్యలు**



ప్రభాతవార్త, ఖమ్మం, సెప్టెంబర్ 30: స్థానిక సంస్థల ఎన్నికలు ఖమ్మం జిల్లాలో పండుగ వాతావరణంలో జరగనున్నాయి. జిల్లా ఎన్నికల యంత్రాంగం ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ముందస్తు చర్యలు తీసుకుంది. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ – రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకారం జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు రెండు విడతల్లో, గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో జరగనున్నాయని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 20 మండలాల్లో 571 పంచాయతీలు, 5214 వార్డులు, 737 పోలింగ్ లొకేషన్లు సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు. మొత్తం 8,02,690 ఓటర్లు తమ హక్కు వినియోగించుకోనున్నారు. అందులో పురుషులు 3,88,243, మహిళలు 4,14,425, ఇతరులు 22 మంది ఉన్నారని వివరించారు. ఎస్టీ, ఎస్సీ, బీసీ, అన్ రిజర్వ్ కేటగిరీల వారీగా స్థానాల రిజర్వేషన్ పూర్తయిందని తెలిపారు. అంతేకాకుండా ఎన్నికల శాంతియుత వాతావరణం కోసం 20 ఎఫ్ఎస్‌టి, 16 ఎస్ఎస్‌టి బృందాలు, తగినంత పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎంసీసీ అమల్లో ఉందని, నియమావళి ఉల్లంఘనకు కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. మీడియా సమావేశంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత పాల్గొన్నారు.

# ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు సరైనది కాదు

**రవి ఆత్మహత్యయత్నానికి కారకులైనవారి పై చర్యలు తీసుకోవాలి**

**విలేకరుల సమావేశంలో ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్సీ తాత మధు**



ఖమ్మం సెప్టెంబర్ 30, ప్రభాత వార్త: ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురి చేస్తున్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మండిపడ్డారు. అధికార పార్టీ నాయకుల ప్రోద్బలంతో పోలీసులు వేధింపులకు గురి చేయడంతో బానోత్ రవి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని ఆరోపించారు. ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి, బానోత్ చంద్రావతి, జెడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్ తదితర నాయకులతో కలిసి ఖమ్మం తెలంగాణ భవన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు అభివృద్ధిపై దృష్టి సారించకుండా ప్రధాన పక్షానికి చెందిన నాయకులను రాజకీయంగా అణచివేయాలని ప్రయత్నిస్తున్నారని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించే, వార్తలు రాసే వారిపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడం రాష్ట్రమంతటా కూడా నిత్యకృత్యంగా మారిందని ఎంపీ రవిచంద్ర విమర్శించారు. అధికార పార్టీ నాయకుల దురాగతాలను వ్యతిరేకిస్తూ ప్రత్యక్ష కార్యాచరణకు దిగాలని బీఆర్ఎస్ శ్రేణుల నుంచి వత్తిళ్లు ఉన్నా కూడా శాంతియుత పరిస్థితులకు భంగం కలుగొద్దనే ఉద్దేశంతో ఆగిపోయామని అన్నారు. బీఆర్ఎస్ నాయకుడు రవిని వేధిస్తున్న వారిపై పోలీసులు ఇప్పటి దాక కేసు నమోదు చేయకపోవడం బాధాకరమన్నారు. అధికార పార్టీకి చెందిన నాయకులు పోలీసులను ప్రయోగించి బీఆర్ఎస్ వారిపై ఎన్ని అణచివేత చర్యలకు పాల్పడినా కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ విజయఢంకా మోగించడం తథ్యమని అన్నారు. ఈ విలేకరుల సమావేశం లో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డి, బానోతు చంద్రావతి, మాజీ జెడ్పీ చైర్మన్ కమల్ రాజ్, ఉప్పల వెంకట రమణ, ఖమర్, బెల్లం వేణు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం పోలీసు కమిషనర్ సునీల్ దత్ ను కలిసి రవిని వేధింపులకు గురి చేస్తున్న వారిపై కేసు నమోదు చేసి, చట్ట ప్రకారం శిక్షి ంచాలంటూ వినతిపత్రం అందజేశారు.

# గ్రామాల్లో ఎన్నికల వేడెక్కిన రాజకీయం

**రిజర్వేషన్లు మారడంతో ఆశవాహులు నిరుత్సాహం**

**ఈ ఎన్నికల్లో కొత్తవారికి అవకాశం**

రఘునాథపాలెం సెప్టెంబర్ ప్రభాతవార్త స్థానిక సంస్థ ఎన్నికలు ఎంపీటీసీ, జెడ్పిటిసి, సర్పంచ్ లకు రిజర్వేషన్లు , ఎన్నికల కోడ్ ప్రకటించడంతో గ్రామాల్లో ఎన్నికల సందడి నెలకొంది. గ్రామంలో ఏ వీధికి వెళ్ళినా అభ్యర్థుల ఎంపికపైనే చర్చలు జరుగుతున్నాయి. వివిధ రాజకీయ పార్టీలు గ్రామాల్లో సన్నాహాక సమావేశాలు నిర్వహిస్తున్నారు. రఘునాథపాలెం మండలం సంబంధించి ఎంపీపీ స్థానం జనరల్ కు ,జెడ్పిటిసి స్థానం బీసీలకు రిజర్వ్ కావడంతో పోటీ చేసే ఆశావాహులు ఎక్కువమంది ఉన్నారు . 2019 రిజర్వేషన్ స్థానాలు పూర్తిగా మారిపోయాయి. రెండేళ్లపాటు గతంలో పోటీ చేసిన రిజర్వేషన్లు ఉంటాయని భావించిన ఆశావావులకు నిరాశ మిగిలింది. రఘునాథ పాలెం మండలంలో 37 గ్రామ పంచాయతీలో గతంలో పోటీ చేసిన సర్పంచులు తమకు భావించి, పోటీలకు సిద్ధమయ్యారు, కానీ ఊహించని విధంగా ఆయా గ్రామాల్లో రిజర్వేషన్లు రావడంతో గతంలో పోటీ చేసిన ఎంపీటీసీలు, జెడ్పిటిసిలు, సర్పంచులు వార్డు మెంబర్లు సైతం కంగుతిన్నారు. రఘునాథపాలెం మండలం సంబంధించి 13 ఎంపీసీ స్థానాలకు, జెడ్పిటిసి స్థానాలకు అక్టోబర్ 27న ఎన్నికలు జరగనున్నాయి. అలాగే 37 గ్రామ సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి నవంబర్ 8న ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలు రెండవ విడతలో ఎంపీటీసీ, మూడవ విడతలో సర్పంచ్ లకు ఎన్నికలు . జరగనున్నాయి. రఘునాథపాలెం మండలంకు సంబంధించి 13ఎంపీటీసీ1 జెడ్పిటిసి సాలకు అక్టోబర్ 27 నా ఎన్నికల జరగనున్నాయి. అక్టోబర్ 13న నోటిఫికేషన్ రానుంది. నామినేషన్ వేయుటకు అక్టోబర్ 16 సూది గడువు కాగా, ఉపసంహరణ గడువు 19 వరకు ఉంది. 27 న ఎన్నికలు జరగనున్నాయి . గ్రామ పంచాయతీలకు మూడవ విడతలో ఎన్నికల నిర్వహిం చనున్నారు. రఘునాథపాలెం మండలం సంబంధించి 37 గ్రామ పంచాయతీలకు నవంబర్ 8 ఎన్నికలు జరగనున్నాయి. అదే రోజున ఎన్నికల ఫలితాలు లెక్కించనున్నారు. ఎంపీ టీసీ ,జడ్పిటిసి ఎన్నికలకు 81 పోలియో కేంద్రాలు ఎంపీటీసీ ,జడ్పి టిసి ఎన్నికల కోసం 81 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు . ఇందుకోసం 97 మంది ఎన్నికల అధికారులను, 259 మంది సిబ్బందిని ఏర్పాటు చేశారు. 37 గ్రామా పంచాయతీలకు సంబంధించి 308 వార్డులకు గాను, 308 పోలింగ్ స్టేషన్ లో ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 25 నోటిఫికేషన్ విడుదల కాగా 27 వరకు నామినేషన్లు 31న ఉపసంహరణ చేయనున్నారు. నవంబర్ 8 న ఎన్నికలు నిర్వహించనున్నారు. దీంతో గ్రామాల్లో ఎన్నికల వాతావరణం నెలకొంది.




## రాజ్యసభ సభ్యు లు వద్దిరాజు రవిచంద్ర కు లాఫ్టర్ యోగ జాతీయ సదస్సు ఆహ్వానం అందజేత



ఖమ్మం కల్చరల్ సెప్టెంబర్ 30ప్రభాతవార్త: రాజ్యసభ సభ్యులు గౌరవ శ్రీ వద్దిరాజు రవిచంద్ర గారికి లాఫ్టర్ యోగ జాతీయ సదస్సు ఆహ్వాన పత్రిక అందజేసినట్టుగా లాఫ్టర్ యోగా జాతీయ చైర్మన్, తెలంగాణ యోగ సంఘ రాష్ట్ర అధ్యక్షు సేవక్ మరికంటి వెంకట్ తెలిపారు, ఈ సదస్సులో దేశవ్యాప్తంగా శిక్షకులు మరియు తెలంగాణ నుంచి మంత్రులు ఆంధ్ర నుంచి శిక్షణ సేవా సంస్థలు హాజరవుతారని లాఫ్టర్ మెడిటేషన్ , లాఫ్టర్ యోగ ఫీస్ట్ క్యాలెండర్ డైరీ పుస్తకాల ఉచిత ఆఫ్టర్ యోగ జాతీయ శిక్షణ సేవా కేంద్రం అర్బన్ ఫారెస్ట్ వెలుగుమట్ల ఖమ్మం కేంద్రం లోగో ఆవిష్కరణలు ఉంటాయని ఈ కార్యక్రమానికి వేలాదిగా పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు

## ఖమ్మం నగరానికి పచ్చని కవచం

**పార్కుల సంరక్షణపై ఆదేశాలు**

**పరిశీలనలో హార్టికల్చర్ అధికారి సూచనలు**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త సెప్టెంబర్ 30: ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని పార్కులను ఈరోజు హార్టికల్చర్ ఆఫీసర్ రాధిక స్వయంగా సందర్శించి పరిశీలించారు. నగరంలోని పర్యావరణ సౌందర్యాన్ని కాపాడుతూ, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేలా పార్కులను అభివృద్ధి చేయడం, సంరక్షి ంచడం ప్రధాన లక్ష ్యమని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. పార్కుల్లో ఎక్కడా చెత్త, అశుభ్రత కనిపించకూడదని సంబంధిత సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. మొక్కలకు సమయానికి నీరు పోయడం, ఎరువులు వేయడం, పూలు మరియు చెట్లను శ్రద్ధగా సంరక్షి ంచడం ద్వారా పార్కులు ఎల్లప్పుడూ పచ్చగా, అందంగా ఉండాలని సూచించారు. అలాగే, పార్కుల్లో ఏర్పాటు చేసిన కుర్చీలు, బెంచీలు, ఫౌంటెన్లు ఎప్పుడూ పనిచేసేలా, శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ప్రజలు విశ్రాంతి తీసుకునే సమయంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పార్కుల్లో పనిచేసే వర్కర్స్ తో మాట్లాడుతూ, వారి పాత్ర చాలా ముఖ్యమని, ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తేనే పార్కులు సుందరంగా, ప్రజలకందుబాటులో ఉంటాయని గుర్తు చేశారు. ఒకవైపు నగరంలోని వాయు కాలుష్యాన్ని తగ్గించడంలో పార్కులు కీలక పాత్ర పోషిస్తే, మరోవైపు పిల్లలు, పెద్దలు, వృద్ధులు సేదతీరడానికి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఆస్వాదించడానికి వీలవుతుందని వివరించారు. హార్టికల్చర్ విభాగం నిరక్ష ్యం చూపితే పార్కులు చెత్త మైదానాలుగా మారిపోతాయని హెచ్చరిస్తూ, ప్రతి వర్కర్ తన కర్తవ్యాన్ని నిర్వర్తించి నగరానికి పచ్చదనం, ప్రజలకు సౌందర్యం అందించాలని స్పష్టంగా తెలియజేశారు. నగర పచ్చదనాన్ని కాపాడడం అనేది ఒక విభాగం బాధ్యత మాత్రమే కాకుండా, ప్రతి ఒక్కరి కర్తవ్యమని హార్టికల్చర్ అధికారి చివరగా హితవు పలికారు.



# మణుగూరు ఏరియాలో 86 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు

**- మణుగూరు ఏరియా**

**జీఎం దుర్గం రామచందర్**




**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30 :** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాకు గత నెల నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 7 లక్షల56వేల 500 టన్నులకు గాను 6లక్షల 47వేల 987 టన్నులు సాధించి 86 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదుచేసినట్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన శనివారం స్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వర్షం వలన ఓబీ వెలికితీతతో పాటు బొగ్గు ఉత్పత్తిలో వెనుక బడ్డామని. సమిష్టి కృషితో సాధ్యమైనంత వరకు రక్షణతో కూడిన ఉత్పత్తి పైనే ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. మణుగూరు ఓసీ విస్తరణ కోసం భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా జరుగుతుందన్నారు. అదేవిధంగా గత మాసంలో ఏరియా 6లక్షల 47వేల 987టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఓవర్ బర్డెన్ డిపార్ట్మెంటల్‌గా 14 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 7లక్షల 71వేల క్యూబిక్‌మీటర్లు వెలికితీసి 55శాతం నమోదు చేసినట్లు, వర్షం వలన ఓబీ వెలికితీతలో వెనుక బడ్డామన్నారు. మణుగూరు ఏరియాకు నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించేందుకు సమిష్టిగా కృషిచేస్తున్నామని, ప్రతిరోజు 35వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించుకున్నామన్నారు. ఈ నెలలో మణుగూరు ఓసీలో బొగ్గు ఉత్పత్తి ప్రక్రియ పనులు ప్రారంభించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో పీకేఓసీ ప్రాజెక్టు ఆఫీసర్ వీరభద్రరావు, మణుగూరుఓసీ ప్రాజెక్టు ఆఫీసర్ చంద్రశేఖర్, ఏరియా ఇంజనీరు శ్రీనివాస్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకటరామారావు, ఏజీఎం(ఐఈడీ) సీహెచ్. రాంబాబు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఫైనాన్స్) ఎం.అనురాధ, డీజీఎం(సివిల్)శివప్రసాద్, పర్యావరణ అధికారి శ్రీనివాసరావు, ఏరియా ఎస్టేట్ ఆఫీసర్ బాబుల్‌రాజు, ఏరియా ఆస్పత్రి సూరింటెండెంట్ డాక్టర్ జ్యోతిర్మయి, డీవైఎస్ఈ ప్రవీణ్, సెక్యూరిటీఆఫీసర్ శ్రీనివాస్, సీనియర్ పీవో సింగు శ్రీనివాసరావు పాల్గొన్నారు.




## మణుగూరు ఏరియా పీకేఓసీ పీవోగా వీరభద్రరావు



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30 :** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ ప్రాజెక్టు ఆఫీసర్‌గా పెద్దమల్ల వీరభద్రరావు నియమితులయ్యారు. కొండాపురం భూగర్భగని ప్రాజెక్టు ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న వీరభద్రరావు ఇటీవల పదోన్నతిపై (ఏజీఎం) పీకేఓసీ పీవోగా నియమించబడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింగరేణి 11ఏరియాల్లో అతిపెద్ద ఉపరితలగని పీకేఓసీ పీవోగా బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందని, రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచేందుకు కృషిచేస్తానన్నారు. గని అధికారుల సహకారంతో ముందుకుసాగుతానని, ప్రాజెక్టును అగ్రస్థానంలో నిలిపేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తానని ఆయన తెలిపారు.

## కలిసివచ్చే పార్టీలతో పొత్తులు

**- టీడీపీ పినపాక నియోజకవర్గ అడహాక్‌కమిటీ సభ్యులు వట్టం**



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30 :** స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసివచ్చే పార్టీలతో పొత్తులు ఉంటాయని టీడీపీ పినపాక నియోజకవర్గ అడహాక్‌కమిటీ సభ్యులు వట్టం నారాయణదొర అన్నారు. ఆయన మంగళవారం గుట్టమల్లారంలోని హనుమాన్ ఫంక్షన్‌హాలులో జరిగిన మణుగూరు మండల పార్టీ జనరల్‌బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మణుగూరు మండలంలో 11ఎంపీటీసీ స్థానాలు, జడ్పీటీసీ, 14పంచాయతీల్లో టీడీపీ పోటీచేస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ బచ్చల భారతి, పట్టణ అధ్యక్షులు ఎలమాటి పూర్ణచందర్‌రావు, మాజీ మండల అధ్యక్షులు దొడ్డి కృష్ణ, సీనియర్ నాయకులు మల్లీడి లోకేష్, జొన్నలగడనడ వెంకటేశ్వర్లు, యార్లగడ్డ రాజా, మద్దెల భద్రయ్య, వెంకట్రావు, సుధాకర్, ఆంజనేయులు, చందర్‌రావు, సత్యనారాయణ, చింతపల్లి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి రహితంగా మండలాన్ని నిర్మిద్దాం. సి ఐ వెంకటేశ్వరరావు

**పినపాక, ప్రభాత వార్త, సెప్టెంబర్ 30** మండలాన్ని గంజాయి రహిత మండలంగా మార్చాలని ఇ బయ్యారం సి ఐ వెంకటేశ్వరరావు యువతకు సూచించారు.ఏడూళ్ల బయ్యారం సి ఐ ఆధ్వర్యంలో సీతంపేట గ్రామంలో మంగళవారం గంజాయి సేవించడం వలన కలిగే నష్టాలను వివరించారు.గంజాయి సేవించిన అమ్మిన ఎన్డిపిఎస్ చట్టం ప్రకారం ఉన్న శిక్షల గురించి వివరించారు, ఇటీవల నమోదు అయిన గంజాయి కేసులలో వ్యాపారం చేసే ముద్దాయిల కి సంబంధించి 23 లక్షల విలువ గల వాహనాల మీద చట్టం ప్రకారం ఫ్రీజింగ్ ఆర్డర్ తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.గంజాయి రహిత గ్రామంగా ఉండాలని సీతంపేట గ్రామ ప్రజలకు, యువతకు తెలిపారు.ఎవరైనా గంజాయి ఉపయోగించిన వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు.కార్యక్రమంలో ఎస్ ఐ సురేష్,ఏ ఎస్ ఐ మల్సూర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ సద్వినియోగం చేసుకోవాలి

**వైద్యురాలు అజంతా**



**పినపాక, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30** స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యురాలు అజంతా కోరారు. మండల పరిధిలోని జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళ వారం మణుగూరు ఏరియా ఆసుపత్రి గైనకాలజిస్ట్ అజంతా ఆధ్వర్యంలో స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో చుట్టూ ప్రక్కన ఉన్న గ్రామాల నుంచి మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలకు షుగర్,బీపీ పరీక్షలు,గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు, కిశోర బాలికలకు అవగాహన సదస్సులు నిర్వహించారు. కార్యక్రమం అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మహిళలు,పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో ఖీస్వస్థ నారీ,సశక్త్ పరివార్ అభియాన్‌ఖీ అనే ప్రత్యేక ఆరోగ్య కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. వైద్యురాలు శృతి,ఆరోగ్య సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో ఒంటరిగానే పోటీ

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు**




**అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30** అశ్వాపురం మండలకేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో మంగళవారం సిపిఐ మండలం కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కొద్దిరోజుల్లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపీటీసీ,జడ్పీటీసీ సర్పంచ్ ఎన్నికల్లో అన్ని స్థానాలలో భారత కమ్యూనిస్టు పార్టీ పోటీచేయాలన్నారు. పొత్తుల్లో భాగంగా కమ్యూనిస్టు పార్టీ తోటి కలిసి వచ్చే లౌకిక శక్తుల తోటి కలిసి పని చేస్తామని,లేని యెడల కమ్యూనిస్టు పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని వారు అన్నారు.సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు, సిపిఐ కార్యకర్తలు అందరూ కంకణ బద్ధులై పనిచేసి ఎంపీటీసీ,పంచాయతీ ఎన్నికల్లో భారీ మెజార్టీలతో సిపిఐ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అశ్వాపురం మండల కార్యదర్శి, అనంతనేని సురేష్,సిపిఐ మండల సహాయ కార్యదర్శులు, వేల్పుల మల్లికార్జున్,మేలాపురం సురేందర్ రెడ్డి, ముత్తబోయిన వెంకటేశ్వర్లు, తెల్ల వెంకటరమణ, రాయపూడి రాజేష్, ఈసపల్లి పవన్ సాయి, కొండపర్తి ప్రసాద్, అక్కినపల్లి నాగేంద్రబాబు, కొమ్ము రాజు, కణితం ఉపేందర్, చింతల రమేష్, ఉక వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## హక్కులు ఆత్మగౌరవం కోసం శ్రమిస్తాం

**- మణుగూరు ఏరియా హెచ్ఎంఎస్ వైస్‌ప్రెసిడెంట్ కొడిపల్లి శ్రీలత**



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30 :** సింగరేణి కార్మికుల హక్కులు, ఆత్మగౌరవం కోసం నిరంతరం శ్రమిస్తామని మణుగూరు ఏరియా హెచ్ఎంఎస్ వైస్‌ప్రెసిడెంట్ కొడిపల్లి శ్రీలత అన్నారు. ఆమె మంగళవారం స్థానిక హెచ్ఎంఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నిర్లక్ష్యంవలనే సింగరేణి కార్మికులు నిరాశకు గురవుతున్నారని, దసరా, గాంధీజయంతిని ఒకేరోజు యాజమాన్యం ప్రకటించిందన్నారు. దీనికి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు సహకరించాయని, కార్మికుల శ్రేయస్సును పట్టించుకోకుండా దసరా సెలవును మార్చకుండా కార్మికులు, వారి కుటుంబసభ్యుల ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టాయన్నారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ దసరా ఉత్సవాలు తమ యూనియన్ బహిష్కరిస్తుందని ఆమె తెలిపారు.

## సింగరేణి స్టాల్స్ కొరకు ధరఖాస్తులు ఆహ్వానం

**- మణుగూరు ఏరియా**

**డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్**



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30 :** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో దసరా సంబరాలను పురస్కరించుకొని పీవీకాలనీ భద్రాద్రి స్టేడియం నందు స్టాల్స్ పెట్టుకునేందుకు ఆసక్తిగల వ్యాపార సంస్థల వారు ఔట్‌లెట్స్ విక్రయానికి ఏర్పాటుచేయడమైనదని, ఇందుకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) రమేష్ తెలిపారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. కంపెనీ నిబంధనల ప్రకారం వివిధ రకాల స్టాల్స్‌ను పెట్టుకునేందుకు వ్యాపారస్తులు ఈ నెల 1వ తేదీ సాయంత్రం 5గంటల లోపు పూర్తి వివరాలతో కూడిన ధరఖాస్తులను జీఎం కార్యాలయం పర్సనల్ విభాగం నందు అందజేసి తమపేర్లు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు.

## దసరా వేడుకలకు తరలిరండి..



**ఇల్లందు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**

దసరా పండుగ సందర్భంగా అక్టోబర్ 2న, ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో జెకె కాలనీలోని సింగరేణి గ్రౌండ్ లో జరిగే దసరా ఉత్సవాలకు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు లు కోరారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దసరా ఉత్సవాలలో భాగంగా జబర్దస్త్ కళాకారులు హైపర్ ఆది, సన్నీ, కెవ్వు కార్తీక్, వినోద్, సింగర్ సిగ్మా హాజరవుతారన్నారు. వివిధ రకాల నృత్యాలు కూడా ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా జమ్మీ పూజతో పాటు పాలపిట్ట దర్శనం కూడా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, జాఫర్, సుదర్శన్ కోరి, చెన్నూరి శ్రీనివాస్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## పెట్టుబడిదారీ వ్యవస్థ నిర్మూలన తోనే కుల నిర్మూలన సాధ్యం : చంద్ర అరుణ

**ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :**




సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుదవారం జిసిసి ఆవరణలో ఉన్న హమాలీ కార్మికుల రెస్ట్ షెడ్డులో పట్టణ కార్యదర్శి పాయం వెంకన్న అధ్యక్షతన జరిగిన సదస్సులో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు అరుణ అక్క పాల్గొని మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర కమిటీ, ఈనెల 24 నుండి 30 వరకు ఇచ్చిన కుల నిర్మూలనా పిలుపులో భాగంగా వారు పాల్గొని మాట్లాడుతూ వేల సంవత్సరాలుగా జ్ఞానాన్ని తనకు అనుకూలంగా మలుచుకొని అణచివేతను, అధికారాన్ని సమర్థించుకుంటూ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్న మనువాద హిందుత్వ భావజాలానికి వ్యతిరేకంగా పోరాడి కుల దోపిడి వ్యవస్థ వ్యవస్థ సత్యశోధక్ సమాజ్ 1873 సెప్టెంబర్ 24న సంస్థను ఏర్పటు చేసిన జ్యోతిరావు పూలే స్ఫూర్తితో ఉద్యమించాలనిఅన్నారు. దేశంలో కుల అణచివేత అంటారని తనం మహిళా అసమానత్వం వర్గదంతరులు, జాతి వివక్షతల మధ్య విడదీయరాని అంత సంబంధాలను జ్యోతిరావు పూలే గుర్తించి అణగారిన వర్గాలకు విద్య మానవ హక్కులు స్త్రీ పురుష సమానత్వం రైతులు వ్యవసాయం కార్మికులు అంటరానితనం హక్కులకై పోరాటం జరిపి సామాజిక విప్లవానికి నాంది పలుకుతూ సిద్ధాంతికరించారని అన్నారు. అణగారిన వర్గాల తరఫున నిలబడి మట్టి మనుషుల మేధావిగా సామాజిక విప్లవకారడిగా పూలే ఆలోచనలను విస్తృతపరచి సామాజిక చైతన్యాన్ని రగిలించేందుకు అనేక పుస్తకాలన్నీ రచించి సమాజానికి పరిచయం చేశారని వారన్నారు నేడు భారతదేశంలో బిజెపి అధికారంలోకి వచ్చి పొక్కిడి పురాణాలే జ్ఞానంగా అభిమానించి ఫూలే అంబేద్కర్ సామాజిక ఆలోచనలపై దాడులకు పూను కొంటున్నారని అందులో భాగంగానే కులం మతం పేరుతో ఓట్లు దండుకుంటూ ప్రజల మధ్య అనైక్యతను సృష్టించి అధికారంలోకి వచ్చి ఆర్థిక రాజకీయాలపై పెత్తనాన్ని కొనసాగిస్తూ ప్రజాస్వామిక వాదులపై రచయితలపై దాడులు చేస్తూ అహంకారంతో పరిపాలన సాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా ఏరియా కార్యదర్శిలు షేక్ యాకుబ్ షావలి మల్లెల వెంకటేశ్వర్లు వారి శ్యామ్, సీనియర్ కార్మికుడు భాజ్య శీను రాజశేఖర్ ఆడెపు సాయి ఉపేందర్ చంద్రమోళి సాయి రామచంద్రు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

## ఐటీడీఏ విద్యాశాఖ డిడిటిడబ్ల్యూగా బాధ్యతలు చేపట్టిన అశోక్

**భద్రాచలం ప్రభాతవార్త :**





ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు భద్రాచలం ఐ టి డి ఏ విద్యాశాఖ విభాగంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ (పూర్తి అదనపు బాధ్యతలు)గా జి. అశోక్ బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం డిడి ట్రైబల్ వెల్ఫేర్ గా విధులు నిర్వహిస్తూ మంగళవారం ఉద్యోగ పదవీ విరమణ గావించిన మణెమ్మ ఖాళీ అయిన డిడి ట్రైబల్ వెల్ఫేర్ పోస్టులో ఏ టి డి ఓగా అశోక్ భద్రాచలం ఐటీడీఏ డిడి ట్రైబల్ వెల్ఫేర్ గా (పూర్తి అదనపు బాధ్యతలు) బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జనవరి 2012 సంవత్సరంలో ఉట్నూర్ ఐటిడిఏ డిడి ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయంలో ఏటీడీవో గా విధులలో చేరడం జరిగిందని, ఆ తర్వాత ఏటీడీవో గా ఖమ్మం నాగర్ కర్నూల్ జిల్లా మన్ననూరు ఐటిడీఏలో డిటిడిఓ మరియు పిఓగా పనిచేశానని అన్నారు.ప్రస్తుతం భద్రాచలం ఐ టి డి ఏలో భద్రాచలం ఏ టి డి ఓ మరియు ఐటీడీఏ కార్యాలయంలో పీసా విభాగంలో విధులు నిర్వహిస్తూ ఇన్చార్జి డిడి ట్రైబల్ వెల్ఫేర్ గ మంగళవారం బాధ్యతలు తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ఇన్చార్జి డిడి ట్రైబల్ వెల్ఫేర్ గా విధులలో చేరిన అశోక్ ను కార్యాలయం సిబ్బంది అభినందనలు తెలిపారు. నా యొక్క విధి నిర్వహణను బాధ్యతగా గిరిజన విద్య సంక్షేమం కోసం శాయశక్తుల కృషి చేస్తానని, అందుకు డిడి ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయం ఆధీనములో పనిచేయుచున్న హెచ్ఎంలు, వార్డెన్లు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది తనకు సహకరించాలని ఆయన తెలుపుతూ అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. అనంతరం డిడి ట్రైబల్ వెల్ఫేర్ గా బాధ్యతలు తీసుకున్న అశోక్ ను సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయం సిబ్బంది పర్యవేక్షకుడు కృష్ణార్జున, పోశాలు, రామకృష్ణారెడ్డి, నారాయణ, రమణమూర్తి, రంగయ్య, చలపతి, ప్రసాద్, జానీ, మాధవి, శ్రీధర్, అశోక్, పాండు, సాయి ప్రణయ్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ యుద్ధం సక్సెస్ పట్ల ఆదివాసీ జేఏసీ హర్షం

### - భవిష్యత్ ఉద్యమ కార్యాచరణపై అక్టోబర్ 5న సమావేశం



**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :**

సెప్టెంబర్ 28న ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్మయుద్ధం బహిరంగ దివాసి గిరిజనుడు స్వచ్ఛందంగా బహిరంగ సభలో పాల్గొని తమవంతు పాత్ర పోషించి ఎటువంటి అవాంఛనీయ సంఘటన తలెత్తకుండా బాధ్యత వహించినందుకుగాను కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ ప్రణాళికల కొరకు అక్టోబర్ 5వ తేదీన భద్రాచలంలోని అభ్యుదయ భవనం నందు ఉదయం తొమ్మిది గంటలకు ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. కావున ప్రతి ఒక్కరూ హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## కుల రహిత సమాజంకై పోరాడుదాం సిపిఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ)

**టేకులపల్లి,సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**



జ్యోతిరావు పూలే సత్యశోధక సమాజ్ ద్వారా దేశంలో కులరహిత సమాజంకై ఎన్నో పోరాటాలు చేశారు.తను తన సహచరి సావిత్రిబాయి పూలే జీవితాంతం కులరహిత సమాజం కు దోపిడి సమాజానికి వ్యతిరేకంగా పోరాడారని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు, ఎ ఐ కె యం ఎస్ జిల్లా నాయకులు భూక్య హర్జ అన్నారు. మంగళవారం టేకులపల్లి లో సత్యశోదక్ 135వ జయంతిని పురస్కరించుకొని వారు మాట్లాడారు జ్యోతిరావు పూలే స్ఫూర్తితో ఉద్యమించాలని అన్నారు. దేశంలో పాలక పార్టీలు కుల మతాలను ప్రోత్సహిస్తూ రాజకీయ లబ్ధి పొందుతున్నాయని అన్నారు .దేశంలో ప్రజలు యువకులు, కార్మికులు మేధావులు పాలకవర్గాల కుల రాజకీయాలను మత రాజకీయాలను అర్థం చేసుకొని కులరహిత సమాజం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. దేశంలో దోపిడీ చేసే వర్గం, దోపిడీకి గురైయే వర్గాలు రెండే ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు గుగులోత్ రామచంద్,పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, ఐ ఎఫ్ టి యు టేకులపల్లి ఏరియా అధ్యక్షులు బోడ మంచా, శంకర్, వెంకట రామ్, బోడ మంగిలాల్, ఎట్టి నరసింహారావు, మేకల వినోద్, బుర్కా రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంబంధాల విభాగం, జియం కార్యాలయం, ఇల్లందు ఏరియా

**ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**



బి.శ్రీనివాసరావు, సీతామాలక్ష్మి పదవీ వి ం ´ వ ు ణ వ ు వ ా ో త్స వ ం వ ు ం గ ళ వా ర ం ఇల్లందు ఏరియా సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాసరావు, సీనియర్ ఉపాధ్యాయులు సీతామాలక్ష్మి రిటైర్మెంట్ ఉద్యోగ విరమణ సందర్భంగా ముఖ్య అతిదిగా విచ్చేసిన ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు వృత్తి నోబుల్ ప్రొఫెషన్ అని కొనియాడుతూ సింగరేణిలో 35 సంవత్సరాలు ఇరువురు విద్యావ్యాప్తి కోసం కృషి చేసినందుకు అభినందనలు తెలియజేశారు. సింగరేణి పాఠశాలలో నందు అంకితభావంతో, అకుంఠిత దీక్షతో వృత్తినే దైవంగా భావించి, నీతి నిజాయితీలతో, పనిచేసి సహోద్యోగుల మరియు అధికారుల మనల్ని పొంది, ఈరోజు పదవి విరమణ చేస్తున్న సందర్భంగా వారి శేష జీవితం, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో విరజిల్లాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు అలాగే పాఠశాల కరస్పాండెంట్ అజ్మీర తుకారాం పాల్గొని రిటైర్ అవుతున్న ప్రధానోపాధ్యాయులు మరియు సీనియర్ ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేస్తూ దేశ భవిష్యత్తు అంతా ఉపాధ్యాయుల కృషి పట్టుదల సేవలే దేశానికి వెన్నెముకని తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ హెడ్మాస్టర్ బొద్దుల శ్రీనివాసరావు స్టాఫ్ సెక్రటరీ ఏ శ్రీనివాసరావు సీనియర్ ఉపాధ్యాయులు నరసమ్మ ప్రైమరీ పాఠశాల హెచ్ఎం జి ధనలక్ష్మి ఎన్సిసి ఆఫీసర్ రాజాగౌడ్ స్కౌట్ మాస్టర్ మహేష్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బోధినేతర సిబ్బంది పాల్గొన్నారు

# శ్రీ దుర్గాదేవి అవతారంలో అమ్మవారు

## ఘనంగా సహస్ర జ్యోతిర్లింగార్చన

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరిదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా



జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగాదేవాలయంలో అమ్మవారు భక్తులకు



మంగళవారం 9వ రోజు శ్రీ దుర్గాదేవి దేవిఅలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి ఉదయం నుండి విశేష పూజాకార్యక్రమాలు కుంకుమ పూజలు అభిషేకాలు అలంకరణలు ఘనంగా నిర్వహించారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలునిర్వహించారు. అదే విధంగా కుంకుమ పూజలు చేశారు. సాయంత్రం పలు రకాల పూలతోతయారు చేసిన బతుకమ్మలను ఆలయానికి యువతులు, మహిళలు పెద్ద ఎత్తునతీసుకువచ్చారు. బతుకమ్మల చుట్టూ బతుకమ్మలతో ఆడపాడి



సందడి చేశారు. అనంతరంవాటిని చెరువులో నిమజ్జనం చేశారు. ఇదిలా ఉండగా సోమవారం రాత్రి వాసవి ఆలయప్రాంగణంలో సహస్ర జ్యోతిర్లింగార్చన కార్యక్రమాన్ని కన్నులపండువగానిర్వహించారు. పట్టణంలోని కోటమైసమ్మ ఆలయం వద్ద జరిగిన బతుకమ్మ వేడుకలలోఆకర్షణీయమైన బతుకమ్మలను తీసుకువచ్చిన వారికి జల్లిపల్లి లోక్‌నాద్, సంకాప్రసాద్, చందు, బాలయ్యల ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు.




## 2న మాంసం విక్రయాలు జరుపరాదు

*అశ్వారావుపేట రూరల్ సెప్టెంబర్ 30 ప్రభాతవార్త*



అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో చికెన్ మటన్ మరియు చేపల విక్రయాలు చెరువు రాదని మునిసిపల్ కమిషనర్ నాగరాజు ఓ ప్రకటనలో తెలిపారు. మాంసం దుకాణ యజమానుల గురువారం రోజున గాంధీ జయంతి సందర్భంగా చికెన్ మటన్ మరియు చేపల దుకాణదారులు ఎటువంటి విక్రయాలు చేయకూడదు మరియు దుకాణాలు మూసి వేయగలరని ఆదేశించారు. ఒకవేళ మీరు మాంసం, చేపలు విక్రయించిన ,దుకాణాలు తెరిచిన ఎడల మీపై మున్సిపల్ చట్టం 2019 ప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు

# శ్రీ దుర్గాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే జారె

*దమ్మపేట, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేటలోని గాంధీబొమ్మ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మండపంలోదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు పురష్కరించుకొని అమ్మవారు మంగళవారం శ్రీదుర్గా దేవి అలంకణలో భక్తులకు దర్శనమిచ్చారు. కాగా అమ్మవారికి ఉదయం నుండిప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు, కుంకుమ పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు జరిపి తీర్థప్రసాదాలను స్వీకరించారు. దుర్గాంబిక దేవికి ఎమ్మెల్యే జారె ప్రత్యేక పూజలు:దేవి శరన్నవరాత్రి



ఉత్సవాలలో భాగంగా దమ్మపేటలో జరుగుతున్న ఉత్సవాల్లోఅశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. దుర్గాంబికదేవిరూపంలో ఉన్న అమ్మవారిని ఎమ్మెల్యే జారె దర్శించుకొని ప్రత్యేకపూజలుచేశారు. అనంతరం అన్నదాన



కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారెప్రారంభించారు. ఉత్సవ కమిటి సభ్యులు ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతోసత్కరించారు. సాయంత్రం బతుకమ్మ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి.

## పేట ఆసుపత్రిలో ఒకే నెలలో 52 ప్రసవాలు



*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:*

భద్రాద్రి జిల్లాలో మారుమూల ప్రాంతాల్లో సైతం మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. జిల్లా మంత్రుల సూచన మేరకు జిల్లా కలెక్టర్‌జితేష్ వి పాటిల్ జిల్లా లో వైద్య రంగాన్ని బలోపేతం చేయడం కోసం నిరంతరంసమీక్షి స్తూ అవసరమైన వైద్య పరికరాలు, సిబ్బందిని అందుబాటులో తెచ్చారు. ఫలితంగా నేడు పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల కి వెళ్లకుండా ప్రభుత్వఆసుపత్రులలో నాణ్యమైన వైద్యం పొందుతున్నారు. ఇందులో భాగంగాఅశ్వారావుపేటలో మెరుగైన వైద్య సేవలు అందిస్తూగుర్తింపుతెచ్చుకుంటున్నారు. దీంతోగతం లో ఎప్పుడు లేని స్థాయిలో పేట ఆసుపత్రిలో ఏప్రిల్ నెలలో కేవలం పదిప్రసవాలు జరగగా సెప్టెంబర్ నెలలో అర్థసెంచరీ మైలురాయి కి చేరుకుంది. ఈనెలలో మొత్తం 52 ప్రసవాలు జరిగాయి. అందులో 26 సుఖ ప్రసవాలు, 26సిజేరియన్‌ల ద్వారా ప్రసవాలు జరిగాయి. ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రుల పట్లనమ్మకానికి ఇది నిదర్శనంగా నిలిచింది. ఒక ప్రసవానికి కనీసం రూ.50 వేలుప్రైవేట్ ఆసుపత్రులలో ఖర్చు అవుతుండగా, ఆ ఖర్చుకాకుండా పేదలకు ఎంతో మేలుజరుగుతుంది.

### ఆసుపత్రి సిబ్బందికి అభినందన:

ప్రసవాల్లో అర్ధసెంచరి మైలురాయిని చేరిన సందర్భంగా స్థానిక శాసనసభ్యులుజారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, డీసిహెచ్ఎస్‌డాక్టర్ రవి బాబు ఆసుపత్రి సిబ్బంది ని అభినందించారు. ఆసుపత్రిసూపరింటెండెంట్ డాక్టర్ రాధ రుక్మిణి, ప్రసూతి వైద్యురాలు డాక్టర్‌మోనిక, మత్తు వైద్యులు డాక్టర్ శంకర్ రావు, డాక్టర్ శివ రామ కృష్ణప్రసాద్, పిల్లల వైద్యులు డాక్టర్ ప్రకాష్, నర్సింగ్ సిబ్బంది మంగ, ప్రమీల , ఆపరేషన్ థియేటర్ ఇంచార్జి సుజాత, వీరాకుమారి ఇతర సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి...

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

*కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ ఈ రోజు పదవీ విరమణ ఎస్బి ఎస్సై రాజేందర్ ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మంగళవారం ఎస్పీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఎస్సైగా పనిచేస్తూ ఈ రోజుతో పదవీ విరమణ పొందారు. 43 సంవత్సరాల పాటు పోలీస్ శాఖలో సేవలందించిన రాజేందర్ గారి సేవలు ప్రశంసనీయం అని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన అధికారులు మరియు సిబ్బంది తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని అన్నారు. గత 43 సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తూ తాము సాధించిన అనుభవాన్ని ఈ రోజు పదవీ విరమణ పొందిన రాజేందర్ అనంతరం ఎస్పీకి వివరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ మల్లయ్య స్వామి, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏసోబు మరియు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## 5 లక్షల పోస్టల్ బీమా చెక్కు అందజేత

*దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:*



ఐదు లక్షల పోస్టల్ బీమా చెక్కు ను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పోస్టల్ అధికారులతో కలిసి కొమరం వెంకన్నకు మంగళవారం అందించారు. మండల పరిధిలోని గండులపల్లి గ్రామానికి చెందిన కొమరం వెంకన్న తపాలా శాఖలో యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ సంవత్సరానికి రూ : 549/టాటా జి ఏ జి పాలసీ తీసుకోవడం జరిగింది. ప్రమాదవశాత్తు వెంకన్నకు జరిగిన యాక్సిడెంట్లో ఒక కాలును తొలగించడం జరిగింది. తపాలా శాఖ లో చేయించిన ఇన్సూరెన్స్ ద్వారా వచ్చిన ఐదు లక్షల చెక్కును గండుగులపల్లి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతుల మీదుగా బాధితుడికి పోస్టల్ ఇన్స్పెక్టర్ జి. రాజేష్, ఎం ఓ, బి. రాజేంద్రప్రసాద్, బి.ఎం.పి తుమ్మల శేషగిరిరావు, సత్తుపల్లి జిడిఎస్, పోస్టల్ సిబ్బంది కలిసి అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు..

*పాల్వంచ టౌన్, సెప్టెంబర్30 ప్రభాతవార్త:*



సబ్ స్టేషన్ యూత్ మరియు శ్రీసిద్ధార్థ హై స్కూల్ ఆధ్వర్యంలో సబ్ స్టేషన్ ఏరియాలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఏరియాలోని మహిళలు, పిల్లలు తీరొక్క బతుకమ్మ లతో ఘనంగా ఆడారు. యూత్ ఆధ్వర్యంలో బతుకమ్మలకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

## కోట మైసమ్మ జాతరకు భారీ బందోబస్తు ఏర్పాటు



కారేపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఉసిరికాయల పల్లిలో అక్టోబర్ 2వ తేదీ నుండి జరగనున్న కోట మైసమ్మ జాతరకు భారీ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఖమ్మం అడిషనల్ సిపి శాంతి భద్రతల విభాగం జి ప్రసాదరావు ఏసిపి తిరుపతిరెడ్డి లు సంయుక్తంగా మంగళవారం జాతర ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదు రోజులపాటు జరిగే ఈ జాతరలో 120 మంది పోలీస్ సిబ్బంది విడుతల వారీగా బందోబస్తును నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు జాతరకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు జరగకుండా నాలుగు ప్రదేశాల్లో వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు పార్కింగ్ ప్రాంతం నుండి ప్రజలు ఆలయం వరకు వచ్చి అమ్మవారి దర్శనం చేసుకునేలా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భారీ, చిన్న తరహా వాహనాలకు ప్రత్యేకంగా వేరువేరు పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జాతరకు వచ్చే భక్తులు పోలీస్ శాఖ సూచనలు పాటించి సహకరించాలని కోరారు. వారి వెంట స్థానిక సీఐ బీ. తిరుపతిరెడ్డి, ఎస్సై బి గోపి సిబ్బంది సీతారాములు పాల్గొన్నారు.

## స్థానిక రిజర్వేషన్లతో నాయకుల ఆశల కోటలు బద్దలు ?
## నూతనుత్తేజంలో సామాజిక వర్గాలు.
## .అంతర్మదనంలో ప్రధాన పార్టీల నాయకులు...?




కొణిజర్ల సెప్టెంబర్ 30 ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లు కేటాయించి, ఎన్నికలు షెడ్యూల్ ప్రకటించడంతో, పలు పార్టీల నాయకుల ఆశల కోటలు బద్ధలై అంతర్మధనంలో పడడంతో కొణిజర్ల మండలంలో స్థానిక సంస్థల సమర పోరు ఆసక్తిగా మారింది. ప్రభుత్వం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించి, అనంతరం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించగా మిగతా పార్టీలన్నీ ఎన్నికలకు సిద్ధమేనని ముక్తకంఠంతో స్వాగతించాయి. ఇతర కులాలు, జనరల్ కేటగిరీలు కలిపి మొత్తంగా కొణిజర్ల మండలంలో ప్రధానమైన ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలను ఎస్టీ సామజిక వర్గానికి కేటాయించడంతో, వారు నేనంటే, నేనున్నా అనే సంకేతంతో పార్టీల నాయకులతో కలుస్తూ పావులు కదుపుతుండగా.. మిగతా వర్గాల ప్రధాన పార్టీల నాయకులు నేనంటే నేనని ఆశలు పెట్టుకోవడమే కాక వారి వారి స్థాయిలో అనుచరగానాన్ని ఏర్పాటు చేసుకొని స్థానిక సంస్థల పోటీకి మంత్రులు, ఎమ్మెల్యేల స్థాయిలో ఆశవహులు గట్టి ఏర్పాట్లతో ఆశల కోటలు సిద్ధం చేసుకొన్నారు, తీరా చూస్తే స్థానిక రిజర్వేషన్లు తారుమారు కావడంతో, ఆశపడి బంగపడినట్లన్న సామెతగా నాయకుల పరిస్థితి మారింది.. ఇటు సర్పంచ్ స్థానాల్లో కూడా రిజర్వేషన్లు మారడంతో, స్థానికంగా ఏర్పాటు చేసుకున్న ప్రధాన పార్టీల నాయకులు కోటలు బద్దలై, ఆశలు గల్లంతయ్యాయి. ఇట్టి రిజర్వేషన్లు అంశంపై పలువురు హైకోర్టు కెక్కడంతో తదుపరి విచారణ ఈ నెల 8న ఉండగా, ఎన్నికల కమిషన్ స్థానిక షెడ్యూల్ కరారు చేసింది. వాస్తవానికి భారత రాజ్యాంగంలో పొందు పరచినట్లు సామజిక వర్గాలకు అభ్యున్నతికి ప్రత్యేకంగా కేటాయించిన రిజర్వేషన్లు కల్పించింది. కానీ ఇట్టి రిజర్వేషన్లు 50 శాతానికి మించడం రాజ్యాంగ విరుద్ధమని, సుప్రీం కోర్టు గతంలో తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. ఐనా కూడా తాజాగా బీసీ సామాజిక వర్గాల రిజర్వేషన్ల అంశంపై హైకోర్టు ఈ నెల 8న తీర్పు ఏ విధంగా ఉండబోతుంది, అసలు స్థానిక ఎన్నికలు జరిగేనా అనే ఆసక్తి ప్రజల్లో నెలకొన్నది. ఏది ఏమైనా దేశం ప్రగతి బాటలో పయనించాలంటే ప్రధానంగా గ్రామాలు అభివృద్ధిలో పదంలో దూసుకొనిపోయి గ్రామ స్వరాజ్యాలుగా రూపుదిద్దుకోవాలనే మహాత్మా గాంధీ కలల ఆకాంక్ష. కావున స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ వీలైనంత త్వరగా జరిగి, అభివృద్ధికి బంగారు బాటలు పడాలని ప్రజలు కోరుతున్నారు.

## దుబ్బ తండ ఎంపీటీసీ రిజర్వేషన్ను ఎస్టీలకు కేటాయించాలి

కారేపల్లి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి మండల పరిధిలోని దుబ్బ తండా ఎంపీటీసీ రిజర్వేషన్ బిసికి లకు కేటాయించారని పంచాయితీలో ఎస్టీలే ఉన్నందున రిజర్వేషన్ ఎస్టీలకు కేటాయించాలని కోరుతూ ఎంపీడీవో శ్రీనివాసరావు పలువురు వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ దుబ్బ తండా ఎంపీటీసీ పరిధిలోని గ్రామపంచాయతీలు అన్ని సర్పంచ్ స్థాయి పంచాయతీలు ఎస్టి వారికే కేటాయించడం జరిగిందన్నారు. కావున దుబ్బ తండా ఎంపీటీసీ పరిధి కూడా ఎస్టీ వారికే కేటాయించాలని ఎంపిడిఓ కోరినట్లు తెలిపారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుబ్బ తండా గ్రామ అధ్యక్షులు గూగులోతు రవీందర్, దుబ్బ తండా కాంగ్రెస్ కార్యదర్శి భూక్యా కుమార్, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కుమార్, కార్యదర్శి గూగుల్ గణేష్ తదితరులు పాల్గొన్నారు,

## ఐద్వా బతుకమ్మ బహుమతులు బతుకమ్మ స్ఫూర్తితో పోరాటాలు

కారేపల్లి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



బతుకమ్మ సంబరాలలో భాగంగా ఐద్వా సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు మంగళవారం బహుమతులను అందజేశారు. మాణిక్యారంలో జరిగిన బతుకమ్మ వేడుకలలో బతుకమ్మలను అందగా పేర్చి ఆట పాటలతో అలరించిన మహిళలకు ఐద్వా మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి చేతుల మీదిగా బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా ఉమావతి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి ప్రతికగా కులమతాలకు అతీతంగా బతుకమ్మ పండుగను నిర్వహిస్తారన్నారు. బతుకమ్మ వేడుకల స్ఫూర్తితో మహిళల హక్కుల సాధన, వివక్షత, లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా ఉద్యమాలలోకి మహిళలు రావాలని కోరారు. మనువాద సిద్దాంతాన్ని బీజేపీ సమర్ధిస్తూ మహిళల అణచివేతకు మద్దతు ఇస్తుందన్నారు. మహిళలకు సమాన హక్కులు..., మనువాదానికి వ్యతిరేకంగా ఐద్వా పోరాటాలు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఐద్వా మాణిక్యారం అధ్యక్ష కార్యదర్శులు పోతర్ల సునీత, మేకల స్వరూప, నాయకురాళ్లు మేకల స్వరూపరాణి, బూసరాజు నాగమణి, అజ్మీర సునీత, భవాని, రాజమ్మ, ప్రమీల, విజయనిర్మల, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు నాయకులు వల్లపు లింగయ్య, పోతర్ల నాగేశ్వరరావు, బూసరాజు రామకృష్ణ, మేకల సురేష్, కుంచారు కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నదానం ప్రారంభించిన మల్లి బాబు

కామేపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:

దేవి శరన్నవరాత్రి ఉత్స వాల సందర్భంగా కామేపల్లి మండలం పండితాపురం గ్రా మంలో కొమ్మినేపల్లి శరత్ సెంటర్, కొత్త కాలనీ తిరపయ్య సెంటర్ తో పాటు పలు మండపాలను సందర్శించి కొలువై ఉన్న అమ్మవారిని మాజీ జెడ్పిటిసి, డి సిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాద వ్ మంగళవారం దర్శించుకుని విశేష పూజలు నిర్వహించారు. సృష్టిలో శక్తికి ధైర్యానికి ప్రతిరూపం దుర్గా అమ్మవారని, అమ్మవారి దయవలన ప్రతి ఒక్కరి జీవి తంలో సుఖశాంతులు ఉండాలని, అదే విధంగా గ్రామాలలో పంటలతో పచ్చగా కళకళలాడాలని కోరుకున్నారు. తదనంత రం కొత్త కాలనీ సెంటర్ లో మేరా మా యాడి ఉత్స వ కమిటీ ఆధ్వర్యంలో నాయ క్ యువసేన యూత్ నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని మల్లి బాబు యా దవ్ ప్రారంభించారు. అనంతరం గ్రామం లో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిర మ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ అర్హులైన ఇండ్లు లేని ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇండ్లు మంజూరు అవుతా యని, రాని వాళ్ళు ఆందోళన చెందాల్సి న అవసరం లేదని, వీలైనంత తొందరగా నిర్మించుకోవాలని, ప్రతి సోమవారం నిర్మా ణం స్థాయిని బట్టి నేరుగా లబ్ధిదారుల ఖాతాలోనే బిల్లులు పడతాయని తెలి పారు. వచ్చే నెల 9వ తారీకు నుండి జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో ఇచ్చిన మాట కు కట్టుబడి పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి అందరూ పూర్తి మద్దతు ఇవ్వాల్సి న అవసరం ఉం దని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బానోత్ నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, మేకల మల్లికార్జునరావు, ఎస్ కె రబ్బానీ పాషా, మేకల లక్ష్మీ ్మనారాయణ, శీ లం పుల్లయ్య, చల్ల మల్లయ్య, మేకల మ హేష్, భూక్య నాగేంద్రబాబు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, పాటిబండ్ల ప్రసాద్, బాధావ త్ నాగరాజు, డేరంగుల తిరపయ్య, బండి లక్ష్మీ ్మనర్సు, లకావత్ మహేష్, ఎం. కృష్ణ ప్రసాద్, బోడ నాగు, బానోత్ సీతారాము లు, బానోతు ముత్తయ్య, జగపతిబాబు, భాను శ్రీను, గుగులోతు ఉపేందర్, జన్నార పు లింగయ్య, దారావత్ రవి, పిచ్చయ్య, ధరావత్ ఉపేందర్, నంద రవి, దారవత్ మోహన్ పాల్గొన్నారు.




## మాదారం గ్రామానికి మాజీ సర్పంచ్ చే ఎల్ఈడి లైట్లు



కారేపల్లి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

సింగరేణి మండలం మాదారం పంచాయితీ మాజీ సర్పంచ్ అజ్మీర్ నరేష్ నాయక్ 15వేల రూపాయలు విలువచేసే రెండు హోర్డింగ్ ఎల్ఈడీ లైట్లు మంగళవారం గ్రామ పెద్దల సమక్షంలో అందజేశారు. మాదారం పంచాయతీలో వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు బతుకమ్మ శుభ కార్యాలకు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా లైటింగ్ ఉండాలని ఉద్దేశంతో పంచాయతీ ప్రజలకు అందజేస్తున్నట్లు మాజీ సర్పంచ్ తెలిపారు. పంచాయతీ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అఖిలపక్ష పార్టీల నేతలు బ్నాగ రూప నాగేశ్వరరావు పాపినేని సత్యనారాయణ కిలారి వెంకటేశ్వరావు మంకిని చిన్న పెద్ద సైదయ్య తుమోజు రామ్మూర్తి కాసాని లక్ష్మీ ్మనారాయణగారు కొల్లి వీరయ్య గారు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కిలారిఅప్పారావు బట్టు సంఘయ్య పాపినేని నాగేశ్వరావు రావుల నాగేశ్వరరావు పూణే ఏర్రయ్య అజ్మీరా వెంకటేశ్వర్లు బానోత్ శ్యామలాల్ బట్టు నరసయ్య గుంపెనపల్లి నరసింహారావు గుర్రం ప్రభాకర్ గుర్రం నర్స య్య సామినేని కోటయ్యబర్మావత్ వీరు నాయక్ చెరుకూరి వెంకన్న బానోతు లాలూ కుర్ర శీను సక్రు తదితరలు పాల్గొన్నారు.

## కామేపల్లి మండల వ్యాప్తంగా ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



కామేపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:

కామేపల్లి మండల వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలు సోమవారం ప్రారం భమయ్యాయి. ఈ సందర్భంగా యువతు లు, మహిళలంతా బతుకమ్మల చుట్టూ చేరి ఆటపాటలతో వేడుకల్లో పాల్గొన్నారు. కామేపల్లి, గోపాలపురం, రామకృష్ణాపు రం, ఊట్కూరు, తాళ్ల గూడెం, మద్దుల పల్లి, ముచ్చర్ల తదితర గ్రామాల్లో ఘనం గా సంబరాలు నిర్వహించారు. గౌరమ్మను తలుస్తూ తమ సుఖదుఃఖాలను పాటల రూపంలో పాడారు. పలు చోట్ల డీజేలు ఏ ర్పాటు చేశారు. మహిళలకు పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఖిపూలను పూజించే గొప్ప సంస్కృతికి నెలవు, సామూహిక జీవన విధానానికి, కష్టసుఖాలను కలిసి పంచుకునే ప్రజల ఐక్యతకు బతుకమ్మ నిదర్శనం. ప్రజల సాంస్కృతిక వైభవం, మహిళల ఐక్యతను చాటి చెప్తుంది. ఈ వేడుకల్లో ముచ్చర్ల మాజీ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, తాళ్ల గూడెం గ్రామానికి చెందిన తెల్లబో యిన అరుణ, వెగ్గలం లలితమ్మ, వెగ్గ లం సత్యనారాయణ, అజ్మీర కుమార్, జాలే శ్రీను యాదవ్, సీనియర్ జర్నలిస్ట్ కోటగిరి రాము, నాగు బండి హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్‌కు అప్పజెప్తున్న కేంద్ర రాష్ట్ర పాలకులు...

**- ఏఐపికెఎంఎస్ డివిజన్ మహాసభలలో డివిజన్ కార్యదర్శి వెంకన్న...**




**సత్తుపల్లి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :** దేశంలో వ్యవసాయ రంగాన్ని మొత్తం పెట్టుబడుదారులైన ఆదానిఅంబానీలకు, అప్పజెప్పడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రమైన కృషి సలుపుతున్నారని దీనికి వ్యతిరేకంగా వ్యవసాయ కార్మికులు పోరాడాల్సి న అవసరం ఉందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వెంకన్న, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఏఐపీకేఎంఎస్ జిల్లా కార్యదర్శి తిమ్మడి హనుమంతరావు పిలుపునిచ్చారు. సత్తుపల్లినీలం రామచంద్రయ్య భవన్ లో సారా అంజన్న సభ ప్రాంగణంలోమంగళవారంజరిగిన అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం కల్లూరు డివిజన్ ప్రధమ మహాసభ డివిజన్ అధ్యక్షులు గంట శ్రీనివాస అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ దేశంలో ఇ ప్పటికీ వ్యవసాయ రంగాన్ని మొత్తాన్ని నిర్వీర్యం చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక నల్ల చట్టాలను అమలు చేయడం కోసం ప్రయత్నాలు జరుపుతున్నారని పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని సోమనాథ్ సిఫారసులు అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందారని వారు అన్నారు. నేడున్న నిత్యవసర ధరల ప్రకారంగా ఒక కుటుంబానికి జీవించటానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సిఫారసులు లెక్కల ప్రకారం గానే 26000 కావాల్సి న అవసరం ఉందని కార్మిక సంఘాల డిమాండ్ చేస్తున్నాయి. తెలంగాణలో దాదాపు 60 లక్షల మంది వ్యవసాయ కూలీలకు బ్రతకటానికి నెలకి 26000 కావాల్సి ఉంది ఈ ఆదాయం సమకూర్చే శక్తి మన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్నది కానీ ఈ ప్రభుత్వాలు వేల లక్షల కోట్ల ఆస్తులు సంపన్నులకు లక్ష కోట్ల రుణాలు మాఫీ చేసి ఇతర రాయి తెలుస్తున్నారు కానీ కష్టజీవులైన కూలీలకు ఇవ్వటానికి వీరికి చేతులు రావటం లేదని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మికులకు సమగ్రహ చట్టాన్ని అమలు చేస్తామని చెప్పి నేటికీ అమలు కాలేదని అదేవిధంగా గ్రామీణఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి200 పని దినాలు కల్పించి రోజు కూలీగా 600 రూపాయలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం మహాసభకు ముందు డివిజన్ అధ్యక్షులు గంటా శ్రీనివాసరావు అరుణోపాతాన్ని ఎగరవేగా డివిజన్ కార్యదర్శి బీరెల్లి లాజరు అమరవీరుల సంతాపా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు ఒగ్గు నాగిరెడ్డి ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి తాటి రాజు సందేశాలు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో సున్నం కృష్ణ, కుంటా కృష్ణ, సంఘసాని వెంకటేష్, సారా కిషోర్, మారుతి శ్రీను, నల్లబోతుల మాణిక్యం, బూరుగు రామారావు, తదితరులు పాల్గొన్నారు.



# లోకవరంలో మహా అన్నదాన కార్యక్రమం

**కల్లూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని పడమట లోకవారం గ్రామంలో దేవి నవరాత్రుల పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మంగళవారం కల్యాణపు వెంకటేశ్వరరావు కొండలరావు, 40 మంది భవానీల సమక్షంలో సుమారు, 1500 మందికి మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా భవానీలు గ్రామ పెద్దలు భక్తులు, మండల పరిసర ప్రాంతాల నుండి భారీగా జనం అన్నదానకార్యక్రమానికి పరలిరావడం జరిగింది.



# వీరలక్ష్మీ అలంకారంలో పర్ణశాలలోని శ్రీ లక్ష్మీ అమ్మవారి దర్శనం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం కు అనుబంధ ఆలయం అయిన దుమ్ముగూడెం మండలం పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి మహోత్స వాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ తరుణంలో ఎనిమిదివ రోజు అయిన మంగళవారం శ్రీ లక్ష్మీ అమ్మవారు వీరలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం నాలుగు గంటలకు లక్ష్మీ అమ్మవారికి




కుంకుమార్చన కార్యక్రమాన్ని అర్చక స్వాములు సాంప్రదాయానుసారంగా ఘనంగా నిర్వహించారు. ఈ కుంకుమార్చన లో మహిళ భక్తులు గ్రామస్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరించారు. ఈ కార్యక్రమం ఆలయ ఇంఛార్జి అనిల్ కుమార్ పర్యవేక్షణలో జరగగా ఆలయ అర్చకులు కోటి విష్ణువర్ధనాచార్యులు, భార్గవాచార్యులు, నరసింహాచార్యులు , వెంకటాచార్యులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలన అవగాహన కల్పనకై ఏపీవో తీసుకుంటున్న శిక్షణ పూర్తి

**భద్రాచలం ప్రభాతవార్త :**

గిరిజన యువత నిషేధిత గంజాయి డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలు జోలికి వెళ్లకుండా మరియు వారిలో చైతన్యం తీసుకురావడానికి గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా వారికి అవగాహన కల్పించడానికి సిమ్లా మరియు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో ప్రత్యేక శిక్షణ తీసుకోవడం జరిగిందని మాస్టర్ శిక్షకుడు మరియు సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. మంగళవారం తన ఛాంబర్ లో గిరిజన యువతి యువకులకు నిషేధిత మత్తు పదార్థాలకు దూరంగా ఉంచడానికి తీసుకున్న శిక్షణకు సంబంధించిన అంశాలు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్డ్ ఏరియా పిసా చట్టం ప్రకారము గిరిజన యువతి యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంచడానికి అవగాహన కల్పించడం వరకు తెలంగాణ రాష్ట్రం ముఖ్య కార్యా నిర్వహణ అధికారి ని ఖిల,తెలంగాణ ఇనిస్ట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ వారి ప్రతిపాదన మేరకు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ సూచనల మేరకు ఐటీడీఏ పరిధిలోని ఏజెన్సీ గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజన యువతి యువకులు నిషేధిత గంజాయి మత్తు పదార్థాలు డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు బానిస కాకుండా వారికి అవగాహన కల్పించి వారిని చైతన్యవంతులుగా చేయడానికి ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ ప్రొఫెషన్ అండ్ సెల్ అండ్ కన్జబ్ జంక్షన్ ఆఫ్ ఇన్ ఆక్సి నేన్స్ సంస్థ ఆధ్వర్యంలో సిమ్లా



మరియు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో ఎస్ఆర్పిసి మసోబ్ర శిక్షణ కేంద్రంలో గిరిజన గ్రామాలలో మత్తు పదార్థాల వలన యువకులకు కలిగే అనర్థాల గురించి తెలియజేయడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శిక్షణలో పది రాష్ట్రాల తరపున పాల్గొన్న మాస్టర్ శిక్షకులకు ఆ సంస్థ ప్రతినిధులు శిక్షణ అందించారు. తెలంగాణ రాష్ట్రం తరఫున ముగ్గురిని శిక్షణకు ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ఐటీడీఏ భద్రాచలం తరపున ఆ శిక్షణలో పాల్గొనడం జరిగిందని అన్నారు. త్వరలో మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలోని యువకులకు ప్రత్యేక శిక్షణ అందించి ప్రతి గ్రామంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాల గురించి గిరిజన యువతి యువకులకు తెలియపరచడం కోసం తీసుకుంటున్న కార్యాచరణ గురించి ఆ శిక్షణలో ఐటిడిఏ తరపున పవర్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేయడం జరిగిందని అన్నారు. ఈ శిక్షణకు తెలంగాణ తరఫున టీఎస్ఐఆర్డీ సంస్థ జాయింట్ డైరెక్టర్ పద్మజారాణి మరియు ఫ్యాకల్టీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




# సింగరేణిఉద్యోగి కృష్ణకు ఘన సన్మానం..

**- ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ క్రాంతి కుమార్...**



**సత్తుపల్లి ప్రభాతవార్త:** సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసీ లో విధులు నిర్వహిస్తూ మంగళవారం పదవి విరమణ చేయుచున్న కట్ట కృష్ణ ( ఈ.పి.జీ.హెచ్ ) ను ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ పాల్గొనిపూలమాలలతో , శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కట్ట కృష్ణ బదిలీ కోల్ ఫిల్లర్ గా ఉద్యోగ ప్రస్థానం సింగరేణిలో సుమారు 34 సంవత్సరాలు రక్షణ , క్రమశిక్షణతో విధులు నిర్వహించి సంస్థ పురోభివృద్ధికి సహకరించారని వారినిఅభినందించారు.సింగరేణి సంస్థలో ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని యాజమాన్యం అప్పగించిన పనులను తమ శక్తి మేరకు నిజాయితీతో నిబద్ధతతో వారికి అప్పగించిన పనిని రక్షణ , క్రమశిక్షణ తో పూర్తిచేసే పదవి విరమణ పొందిన కట్ట కృష్ణ అధికారుల , సూపర్వైజర్ల , తోటి ఉద్యోగుల మన్ననలుపొందారన్నారు.వారు విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన సందర్భంగా వారి రిటైర్మెంట్ జీవితంఆయురారోగ్యాలతో పాటు సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులతో కలిసి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జే.వి.ఆర్ ఓసి ఐఎన్టీయూసీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సుదర్శన్ , అసిస్టెంట్ ఫీట్ సెక్రెటరీలు కోటేశ్వరరావు , సురేష్ , ఐ.వి రెడ్డి , నాయకులు మురళి , పొట్టి కిరణ్ , కిషనరావు , కాటమనేని శ్రీధర్ , రఫి , రాంచందర్ , వెంకట స్వామి , రాము , రషీద్ , మంగళ గిరి శ్రీను , రవి , రాజేందర్ , చాంద్ , శ్రీధర్ , ఖాజా, లింగమూర్తి , షరీఫ్ , గౌస్ , సంతోష్ , మాలోత్ అశోక్ , పవన్ , బాలకృష్ణ , బాలు , సాధిక్ , దాసరి శ్రీను , జనగాం శ్రీను ఇతర ముఖ్య నాయకులు , కార్యకర్తలు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యతో పాటు ఆధ్యాత్మికంగా ఎదగాలి

**కల్లూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** కల్లూరు మండల పరిధిలోని



పెద్ద కోరు కొండిలో ఆర్సిఎం చర్చి లో విద్యార్థులతో ఆధ్యాత్మిక సదస్సు జరిగింది. ఈ సందర్భంగా మత గురువులు వినయ్ అంతోని లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బోధిస్తూ విద్యార్థులు విద్యార్థులు విద్య తో పాటు ఆధ్యాత్మికంగా ఎదగాలని కోరారు. జీవన విధానంలో ముందుకు వెళ్లాలంటే దేవుని యొక్క ఆశీర్వాదాలు ప్రతి విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేకంగా అవసరం ఉందని వివరించారు. విద్యార్థులు తల్లిదండ్రులు ఆశలను ఆశయాలను లక్ష్యాలను నెరవేర్చాలని రాబోయే భవిష్యత్తు విద్యార్థులదేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు, పెద్ద కోరుకొండి, చిన్న కోరుకొండి ,వెంకటాపురం, ఎర్రబోయినపల్లి, తదితర గ్రామాల నుంచి హాజరయ్యారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు ఆటలు పాటలు బైబిల్ క్విజ్ నిర్వహించారు ప్రతిభ కలిగిన వారికి బహుమతులను అందజేశారు. యువజన కమిటీ తోపాటు కన్యాస్త్రీలు ఉపదేశకులు పాల్గొన్నారు.

## ఇసుక ర్యాంపుల పై రెవెన్యూ అధికారులు దాడులు

### తెప్పలు ధ్వంసం చేసిన సిబ్బంది మూడు ఇసుక ట్రాక్టర్లు సీజ్




*నేలకొండపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:*

రామచంద్రాపురం గ్రామం వద్ద గల ఏటి లో తెప్పల పై ఇసుకను తీసుకొచ్చి ట్రాక్టర్ల ద్వారా అక్రమ రవాణా చేస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న నేలకొండపల్లి రెవిన్యూ అధికారులు, సిబ్బంది మంగళవారం మూకుమ్మడి దాడులు చేశారు. ఇసుక క్వారీల వద్ద కు స్థానిక మండల తహశీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది వెళ్లి ఈ దాడులు చేశారు. అప్పటికే ఇసుకను లోడు చేస్తున్న మూడు ట్రాక్టర్ల ను వారు స్వాధీనం చేసుకున్నారు. తెప్పలను రెవిన్యూ సిబ్బంది ధ్వంసం చేశారు. మూడు ట్రాక్టర్లను స్థానిక పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసినట్లు తహశీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ దాడులో స్థానిక మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్లు అల్లం రవికుమార్ , ఆలస్యం మధుసూదన్ రావు, జీపీవోలు రామదాసు, బాలరాజు, జానీమియా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెండు బైక్ లు డీ:ట్రాక్టర్ కింద పడి యువకుడు మృతి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:*



రోడ్డు ప్రమాదంలో రెండు బైక్ లు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటన లో క్రింద పడిన వ్యక్తి మీద నుంచి ట్రాక్టర్ వెళ్లటంతో అక్కడిక్కడే మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని కోనాయిగూడెం గ్రామానికి చెందిన కొచ్చేర్ల బాలకృష్ణ (35) అనే సుతారీ మేస్త్రీ రోజు మాదిరిగానే మంగళవారం పనికి వెళ్లాడు. రాత్రి ఇంటికి బైక్ పై తిరిగి వస్తుండుగా రాజేశ్వరపురం గ్రామం వద్ద సాగర్ కాలువ సమీపంలోకి రాగానే నేలకొండపల్లి నుంచి కూసుమంచి వెళ్తున్న మరో బైక్ ఎదురెదురుగా వచ్చి డీకొన్నాయి. ఈప్రమాదంలో బాలకృష్ణ రోడ్డు పై పడటంతో వెనక నుంచి వస్తున్న ట్రాక్టర్ సదరు వ్యక్తి పై నుంచి వెళ్లటంతో అక్కడిక్కిడే మృతి చెందాడు. ఈ ప్రమాదంలో మరో బైక్ పై ఉన్న వ్యక్తి కి తీవ్ర గాయాలైయ్యాయి. మృతుడు బాలకృష్ణకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. సంఘటనా స్థలంకు పోలీసులు చేరుకుని వివరాలు సేకరించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మొదటి విడతలోనే కామేపల్లి మండలంలో 12 ఎంపీటీసీ స్థానాలకు, 24 సర్పంచ్, 218 వార్డులకు ఎన్నికలు

*కామేపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:*

మొదటి విడత లోనే కామేపల్లి మండ లంలో ఎన్నికలు జరగనున్నాయి. జడ్పిటిసి, 12 ఎంపీటీసీ స్థానాలకు, 24 గ్రామ పం చాయితీ సర్పంచ్ స్థానాలకు, 218 వార్డుల కు ఎన్నికలు జరగనున్నాయి. మండలంలో 41,955 మంది జనాభా గలరు. ఎంపీపీ స్థానం ఎస్టీ జనరల్ కు, జడ్పిటిసి స్థానం జనరల్ మహిళలకు రిజర్వేషన్లలో అధి కారులు ఖరారు చేశారు. మండలంలో 35,539 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 17,437 మంది పురుషులు, 18,102 మంది స్త్రీలు ఉన్నారు. పురుష ఓటర్లు కన్నా మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. గోవింద్రాల, కామేపల్లి, నెమలిపురి గరిడేపల్లి ఎంపీటీసీ స్థానాలను జనరల్ కు కేటాయించారు. ఊట్కూరు, ముచ్చర్ల 1, కొమ్మినేపల్లి ఎస్టీ జనరల్ కు, జాస్తి పల్లి, లింగాల, పింజర మడుగు ఎస్టి మహిళకు, పొన్నెకల్, ముచ్చర్ల, మద్దులప ల్లి జనరల్ మహిళకు రిజర్వేషన్ ఖరారు చేశారు. అదేవిధంగా సర్పంచ్ స్థానాలకు కూడా రిజర్వేషన్లను ఖరారు చేశారు. బర్లగూడెం, జగన్నాథ్ తండా, కొమ్మినేప ల్లి, కొత్త లింగాల, మద్దులపల్లి, ముచ్చర్ల, నెమలిపురి, పింజరమడుగు, సాతాని గూడెం, టేకుల తండా, తాళ్ల గూడెం, ఊట్కూరు స్థానాలను ఎస్టీ జనరల్ కు కేటాయించారు. అదే విధంగా రుక్కి తండా, రామకృష్ణాపురం, పొన్నెకల్, పాత లింగాల, లాల్య తండా, కెప్టెన్ బంజర, కామేపల్లి, జోగ్గూడెం, జాస్తిపల్లి, గోవింద్రాల, గరిడేపల్లి, బాసిత్ నగర్ సర్పంచ్ స్థానాలను ఎస్టి మహిళ కు అధికారులు రిజర్వేషన్ల ఆధారంగా కేటా యించడం జరిగింది.

## కోడ్ కూసింది..! ముసుగు పడింది...!

### !స్థానిక సమరానికి సంసిద్ధమవుతున్న పల్లెలు

### ఎన్నికల నియమావళిలో భాగంగా విగ్రహాలకు ముసుగులు

### ముమ్మర ఏర్పాట్లలో పంచాయతీ సిబ్బంది..

*కూసుమంచి, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త) :*



తెలంగాణలో స్థానిక సమరానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో, ఎన్నికల కమిషన్ నిమయాళిని పంచాయతీలలో సిబ్బంది పకడ్బందీగా అమలు చేస్తున్నారు. కూసుమంచి మండల వ్యాప్తంగా అన్నిగ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు తమ సిబ్బంది చే నాయకుల విగ్రహాలకు, పార్టీల జెండా గద్దెలకు, దిమ్మెలకు, గోడరాతలకు ముసుగులు ఏర్పాటు చేస్తున్నారు. వివిధ పార్టీల నాయకుల ప్లెక్సీ లు తొలగిస్తున్నారు. ఈ ముసుగులు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నన్ని రోజులు తప్పనిసరిగా అమలు చేయనున్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి సూచనల మేరకు సిబ్బంది ఈ ఏర్పాట్లు చేపడుతున్నారు. కూసుమంచి మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి నీరజ సూచనల మేరకు సిబ్బంది గ్రామంలోని వివిధ పార్టీల నాయకుల విగ్రహాలు, పార్టీ దిమ్మెలకు పార్టీల గుర్తులు కనిపించకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నారు.

## ప్రతీ స్థానంలో కాంగ్రెస్ జెండా ఎగిరేలా కృషి చేయండి

### కాంగ్రెస్ ఎన్నికల మండల పర్యవేక్షకులు రామూర్తినాయక్



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:*

స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగిరేలా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నేలకొండపల్లి మండల పరిశీలకులు రామూర్తి నాయక్ పిలుపు నిచ్చారు. మంగళవారం కోరట్లగూడెం ఎంపీటీసీ పరిధిలోని ఆచార్లగూడెం, ఆరెగూడెం, కోనాయిగూడెం, కోరట్లగూడెం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో రామ్మూర్తి నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఆయన చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేసిన అభివృద్ధి పనులే అభ్యర్థులను గెలిపిస్తాయని ఆయన అన్నారు. ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని ఆయన చెప్పారు. ఎన్నికలలో వ్యక్తిగత విభేదాలు వీడి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, తమ్మినేని నవీన్, వెంకటరెడ్డి, నెల్లూరి భద్రయ్య, మామిడి వెంకన్న, కుక్కల హనుమంతరావు, ఈవూరి శ్రీనివాసరెడ్డి, బచ్చలకూరి నాగరాజు, వడ్డె జగన్, పులిమి వీరారెడ్డి, సైదయ్య, కొలికపొంగు సీతారాములు, కొచ్చేర్ల శ్రీనివాసరావు, కొమ్మినేని పుల్లమ్మ, తురక పాపయ్య, మార్తి కోటి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి.

*కోదాడ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:*

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ సత్తా చూపాలని నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన నివాసంలో జరిగిన కోదాడ మండల పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలన్నారు. ఆరు గ్యారంటీలతో, 420 హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నట్టేట ముంచిందన్నారు. అమలు కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను, మహిళలను, నిరుద్యోగులను, సబ్బండ వర్గాలను మోసం చేసిందన్నారు. స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఐకమత్యంగా పని చేసి ఏకాభిప్రాయంతో ఆభర్థులను ఎన్నుకోవాలని అన్నారు. ప్రజలకు రేవంత్ చేస్తున్న మోసాలను, అమలుగాని హామీలను ఇచ్చి మోసగించిన విధానాన్ని అర్ధమయ్యేలా వివరించాలన్నారు.




## దుర్గామాత మంటపం వద్ద మహాఅన్నదానం



*కూసుమంచి, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలం కేంద్రంలోని గౌడ బజార్లో గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మంటపం వద్ద ఉత్సవ కమిటీ నిర్వహణలో మంగళవారం మహా అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గ్రామానికి చెందిన బారి శ్రీను, చెన్ను



వెంకటరమణలు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బారి శ్రీను మాట్లాడుతూ అన్నిదానాలలో కన్నా అన్నదానం ఎంతో గొప్పదని అన్నారు. ఇంతటి మహాత్కార్యాన్ని తలపెట్టిన ఉత్సవకమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఉత్సవ కమిటీ సభ్యులందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, పరిసర గ్రామాల ప్రజలకు అన్నప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గౌడ యువజన సంఘం బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## 3న జరిగే దేశవ్యాప్త బంద్ ను జయప్రదం చేయండి



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :*

వక్ఫ్ సవరణ చట్టం 2025 కు వ్యతిరేకంగా అక్టోబర్ 3వ తేదీన దేశ వ్యాప్తంగా జరుప తలపెట్టిన బంద్ ను జయప్రదం చేయాలని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా ముస్లిం మైనారిటీ సంస్థ జాతీయ అధ్యక్షుడు సయ్యద్‌సాధిక్ అలీ పిలుపు నిచ్చారు. మంగళవారం నేలకొండపల్లి లోని మస్జీద్ నందు రాజ్యాంగ పరిరక్షణ వేదిక మండల అధ్యక్షుడు షేక్.సుభాన్ మియా అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సయ్యద్ సాధిక్ అలీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ చట్టం 2025 ను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో గతంలో అమలులో గల వక్ఫ్ చ్నట్ట నిర్వహణ యధావిధిగా కొనసాగించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక కూసుమంచి మండల అధ్యక్షుడు కరీం, నేలకొండపల్లి పట్టణ అధ్యక్షుడు షేక్ .సత్తార్, నాయకులు ఇమ్రాన్ ,షాకీర్, ఖాజా, బుజ్జి, ఖాజామియా, బడేమియా, ఇమామ్ ,హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా స్థానిక సంస్థల ఎన్నికలు

**జిల్లా కలెక్టర్ అనుదీప్**

**ఎన్నికలపై కలెక్టర్ సమీక్ష**

**ఖమ్మం జిల్లాలో 8.02 లక్షల ఓటర్లు**

**జెడ్పీ, ఎంపీటీసీ రెండు విడతల్లో - గ్రామపంచాయతీలు మూడు విడతల్లో**



**ప్రభాతవార్త, ఖమ్మం, సెప్టెంబర్ 30:** ఖమ్మం జిల్లాలో స్థానిక సంస్థల (గ్రామపంచాయతీలు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ) ఎన్నికలను పూర్తిస్థాయిలో పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీ ప్రతినిధులతో స్థానిక సంస్థల ఎన్నికలపై సమీక్షా సమావేశం నిర్వహించిన కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకారం ఎన్నికల ఏర్పాట్లు పూర్తయ్యాయని చెప్పారు. జిల్లాలో మొత్తం 20 మండలాల్లో 571 గ్రామపంచాయతీలు, 5214 వార్డులు, 99 షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామపంచాయతీలు, 461 నాన్‌షెడ్యూల్డ్ గ్రామపంచాయతీలు ఉన్నాయని వివరించారు. వీటికి అనుగుణంగా 5214 పోలింగ్ స్టేషన్లు 737 కేంద్రాల్లో ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే 20 జెడ్పీటీసీలు, 283 ఎంపీటీసీలు, 1580 ఎంపీటీసీ పోలింగ్ స్టేషన్లు, 593 ఎంపీటీసీ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఎన్నికల పారదర్శకత కోసం 40 జోనల్ అధికారులు, 20 ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు, 16 ఎస్.ఎస్.టి. టీములు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. జులై 10 నాటికి నమోదైన ఓటర్ల సంఖ్య 8,02,690 కాగా, అందులో పురుషులు 3,88,243, మహిళలు 4,14,425, ఇతరులు 22 మంది ఉన్నారని వివరించారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు రెండు విడతల్లో, గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో జరగనున్నాయని కలెక్టర్ చెప్పారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వెంటనే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చిందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిపిఓ ఆశాలత, డివిజనల్ పంచాయతీ అధికారులు రాంబాబు, విజయలక్ష్మి ్మ, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## ఎన్డీఆర్ఎఫ్ సేవలకు కృతజ్ఞతలు

**జిల్లా కలెక్టర్ అనుదీప్**

**వరదల్లో ప్రాణరక్షణలో ఎన్డిఆర్ఎఫ్ విశేష సేవలు**

**ఆపదమిత్రులు, ఎస్డిఆర్ఎఫ్ కు శిక్షణ ఇచ్చిన నిపుణులు**

**జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎన్డిఆర్ఎఫ్ బృందం సిబ్బంది**

**ప్రభాతవార్త, ఖమ్మం, సెప్టెంబర్30:** జిల్లాలో మూడు నెలల పాటు అహర్నిశలూ సేవలందించిన ఎన్డిఆర్ఎఫ్ సిబ్బందికి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం అవుతున్న సందర్భంగా మంగళవారం నాడు ఎన్డిఆర్ఎఫ్ బృందం కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో కలిసింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ!!భారీ వర్షాలు, చింతకానిలో వరద సమయంలో ప్రాణాలను రక్షి ంచడంలో ఎన్డిఆర్ఎఫ్ అద్భుత సేవలందించింది. అంతేకాకుండా ఎస్డిఆర్ఎఫ్ బృందం, ఆపదమిత్రులకు శిక్షణనిచ్చి వారిని నిపుణులుగా తీర్చిదిద్దారు. జిల్లాలో మూడు నెలల పాటు మీరు ఉండడం వలన యంత్రాంగానికి ధైర్యం కలిగింది" అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎన్డిఆర్ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు సహకరించండి

**సింగరేణి సి అండ్ ఏండిని కలిసి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే కూనంనేని**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**



కొత్తగూడెం పట్టణం, పరిసర ప్రాంతాల అభి వృద్ధి, ప్రజలకు కావాల్సిన మోలికవసతుల కల్పనకు సింగరేణి సంస్థ ద్వారా సహకరించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంను కలిసి కోరారు. మంగళవారం సంస్థ ప్రధానకార్యాలయంలో సి అండ్ ఏండిని కలిసి పలు ప్రతిపాదనలు ఆయనముం దుంచారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లా డుతూ... జిల్లా కేంద్రమైన ఆర్టీసీ బస్టాండ్ నూతన భవనాలకు సంస్థ ద్వారా నిధులు మంజూరు చేయాలని, సిఎస్ఆర్ ఫండ్ సాధ్య మైనంత త్వరగా మంజూరు చేయాలనీ కోరడం జరిగిందని కూనంనేని తెలిపారు. పోస్టాఫీసు సెంటర్ నుంచి డిఎస్పి ఆఫీసు మీదుగా హేమచంద్రాపురం గ్రామంవరకు వున్నా రోడ్డు సింగరేణి సంస్థ భారీ వాహనాల రాకపోకలవల్ల శిధిలమైందని, దీన్ని సింగరేణి యాజమాన్యమే పునర్నిర్మించి ప్రజల అసౌకర్యాన్ని నివారించాలని కోరామని తెలిపారు. సింగరేణి కార్మిక వాదాలు, ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు కావల్సిన మౌలిక వసతుల కల్పనకు యాజమాన్యం చొరవ చూపాలని, రుద్రంపూర్, రామవరం తదితర ప్రాంతాల్లో మాజీ కార్మికులు నివసిస్తున్న క్వార్టర్లను వారికే స్వాధీనంచేసి విద్యుత్, త్రాగునీటి వసతి కల్పించాలని కోరామన్నారు. కార్మికవాదాల్లో శిథిలమైన రోడ్లను నిర్మించాలని, నూతన భూగర్భ గనుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరామని, తన ప్రతిపాదనపై అధికారి సానుకూలంగా స్పందించారని తెలిపారు. కూనంనేని వెంట సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు ఎస్ కె సాబీర్ పాషా, వంగ వెంకట్, రమణమూర్తి తదితరులు వున్నారు.

# సమీకృత గురుకులాలు.. ప్రపంచ స్థాయి విద్యకు నాంది





**అదనపు కలెక్టర్**

**బోనకల్లు ప్రభాతవార్త :** నాణ్యత ప్రమాణాలతో నిర్మాణం పూర్తి చేయాలిబోనకల్ మండలం లక్ష్మీ ్మపురంలో యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మంగళవారం పరిశీలించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మాణం జరగాలని, ఏ మాత్రం లోటుపాట్లు లేకుండా సమయానికి పూర్తి చేయాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. మ్యాప్ ప్రకారం పనులు జరుగుతున్నాయో లేదో స్వయంగా తనిఖీ చేసి సూచనలు ఇచ్చారు. ప్రపంచంతో పోటీ పడేలా విద్యా వాతావరణంయంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రధాన లక్ష ్యం విద్యార్థులను అద్భుతమైన మేధస్సుతో, నైపుణ్యాలతో తీర్చిదిద్దడమేనని అదనపు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు ఇండోర్, ఔట్‌డోర్ క్రీడల సదుపాయాలు కల్పించేలా ప్రత్యేక డిజైన్‌లో గురుకులాలను నిర్మిస్తున్నామని వివరించారు. అంతర్జాతీయ ప్రమాణాల ఆధారంగా రూపొందిస్తున్న ఈ విద్యా వాతావరణం జిల్లాలోనే కాకుండా రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. మార్చిలో అకాడమిక్ బ్లాక్ పూర్తి లక్ష ్యంఈ గురుకులంలో టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి క్వార్టర్స్ ఏర్పాటు చేయబడుతు న్నాయని, మార్చి నెలలోగా అకాడమిక్ బ్లాక్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టంచేశారు. అన్ని బ్లాకులకు సంబంధించిన డ్రాయింగ్‌లు సమర్పించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, బోనకల్ తహసీల్దార్ రమాదేవి, అధికారులు

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త**





ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు మంగళవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షి ంచారు. ..

ఉద్యోగ విరమణ పొందిన వారిలో
ఎంఏ రహీమాన్, ఏసీపీ వైరా
పి.సత్యనారాయణ, ఎస్సై (ఐటీ కోర్ టీమ్)
వి.వెంకటేశ్వర్లు, ఎస్సై (విఆర్)
ఎండీ సలీమ్, ఆర్ఎస్సై, సిఏఆర్,
జె.వెంకటేశ్వర్లు, ఏఎస్సై ఏన్కూరు పిఎస్
ఎస్‌కె సయాద్ హుస్సేన్, హెచ్‌సి ఇఎస్‌బి
జి. కాంతి, సీనియర్ అసిస్టెంట్ సిపిఓ ఖమ్మం ఉన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం, ఆర్ఐ కామరాజు పోలీస్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షుడు వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ

**రుద్రంపూర్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** సింగరేణి కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ లో నాలేరియా నాలి ఏరియాలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి, ఈ వేడుకలో మహిళలు పిల్లలు పాల్గొని వివిధ రంగుల పుష్పాలను సేకరించి తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా బతుకమ్మను ఆకర్షణీయంగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి డీజే



బాక్సులు పెట్టి తెలంగాణ పాటలతో సంబరాలు చేసుకున్నారు మరియు మహిళలంతా కలిసి అడి పాడి కొలహాలంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.